# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

నిజం News — Voice of Truth

సూర్యాపేట | గురువారం | 24-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:53 | పేజీలు: 4 | వెల: రూ.1/-







## పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన

# భారత ప్రభుత్వం

- అటారీ-వాఘా సరిహద్దు తక్షణమే మూసివేత

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది ప్రాణాలను బలిగొన్న ఉగ్రదాడి ఘటనలో "బాహ్య శక్తుల హస్తం" ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడి కావడంతో, భారత ప్రభుత్వం పాకిస్థాన్‌పై పలు కఠినమైన నిర్ణయాలు తీసుకుంది.

- ఉగ్రదాడి వెనుక బయటి శక్తుల ప్రమేయంపై ఆధారాలు లభ్యం
- భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) ఈ నిర్ణయం
- భారత్ లోని పాక్ టూరిస్టులు, పౌరులు వెంటనే వెళ్లిపోవాలని ఆదేశం
- వాఘా-అటారీ చెక్ పోస్ట్ నిలిపివేత
- దశాబ్దాల నాటి సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిరవధికంగా నిలిపివేయడం

న్యూఢిల్లీ,ఏప్రిల్23,(నిజం చెపుతాం) దేశ భద్రతకు సంబంధించిన అత్యున్నత నిర్ణయాధికార సంస్థ అయిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) ఈ మేరకు కీలక చర్యలకు ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా దశాబ్దాల నాటి సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిరవధికంగా నిలిపివేయడం, అటారీ-వాఘా సరిహద్దును తక్షణమేమూసివేయడం వంటి ప్రధాన నిర్ణయాలున్నాయి.భారత్ తీసుకున్న అత్యంత కీలకమైన చర్యల్లో 1960 నాటి సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిరవధికంగా నిలిపివేయడం ఒకటి. ఈ ఒప్పందం ప్రకారం సింధు, దాని ఉపనదులైన జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ నదుల జలాలను ఇరు దేశాలు పంచుకుంటున్నాయి. పాకిస్థాన్‌లోని కోట్ల మంది ప్రజలకు ఈ నదులే ప్రధాన నీటి వనరు. 1960 సెప్టెంబర్ 19న ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి. 1965, 1971, 1999 యుద్ధాల సమయంలోనూ నిలిచిన ఈ చారిత్రక ఒప్పందాన్ని భారత్ ఇప్పుడు నిలిపివేసింది. సీమాంతర ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ విశ్వసనీయంగా, శాశ్వతంగా విడనాడే వరకు ఈ ఒప్పందం నిలిపివేతలో ఉంటుందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు.


మిగతా 2వ పేజీలో..




## జపాన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న సీఎం

# రేవంత్ రెడ్డి బృందం...

### రూ. 12,062 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం ఒప్పందం

- శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం
- ఈ నెల 16న జపాన్ పర్యటనకు వెళ్లిన బృందం
- వివిధ కంపెనీలతో పెట్టుబడులకు ఒప్పందాలు

హైదరాబాద్,ఏప్రిల్23,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు




## ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కశ్మీర్ లోయలో

# తీవ్ర నిరసనలు

- పహల్గామ్ పర్యాటకుల హత్యలపై కశ్మీర్ లోయలో తీవ్ర నిరసనలు, బంద్
- సివిల్ సొసైటీ, వ్యాపారులు, ఉద్యోగులతో సహా అన్ని వర్గాల భాగస్వామ్యం
- పర్యాటక ఆధారిత ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందని ఆందోళన

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి వ్యతిరేకంగా కశ్మీర్ లోయ బుధవారం నాడు నిరసనలతో అట్టుడికింది. ఈ దారుణ మారణకాండను ఖండిస్తూ లోయ వ్యాప్తంగా సంపూర్ణ బంద్ పాటించారు. గత 35 ఏళ్లలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కశ్మీర్‌లో ఇలాంటి సంపూర్ణ బంద్ జరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

## పహల్గామ్ దాడి.. భారత్‌కు ప్రపంచ

# దేశాల సంఘీభావం

- జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రపంచ నేతల తీవ్ర ఖండన
- ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, మారిషస్, న్యూజిలాండ్, సింగపూర్ అధినేతల దిగ్భ్రాంతి, సంతాపం
- భారత ప్రధాని మోదీకి ఫోన్ చేసి సంఘీభావం తెలిపిన ఆస్ట్రేలియా, మారిషస్ ప్రధానులు
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటన



## ముగిసిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ

# ఎన్నికల పోలింగ్

- 77.56 శాతం నమోదైన ఓటింగ్
- ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
- ఈ నెల 25న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్23,(నిజం చెపుతాం) హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. మొత్తం 112 ఓట్లకు గాను 88 ఓట్లు పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో 77.56 శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.బీఆర్ఎస్ మినహా బీజేపీ, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల ప్రజాప్రతినిధులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఈ నెల 25న ఓట్ల లెక్కింపు జరగనుండగా, అదే రోజు ఫలితాలు వెల్లడించనున్నారు.బీజేపీ గోషామహల్ శాసనసభ్యుడు రాజాసింగ్, మజ్లిస్ పార్టీ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్సీ కోదండరాం తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో ఉన్నారు. 81 మంది కార్పొరేటర్లకు గాను 66 మంది, 31 మంది ఎక్స్-అఫిషియో సభ్యులలో 21 మంది ఓటు వేశారు. మజ్లిస్ పార్టీ తరపున మీర్జా రియాజ్ ఉల్ హసన్, బీజేపీ తరపున గౌతమ్ రావు పోటీ చేస్తున్నారు

## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రభుత్వ యంత్రాంగం

# సహకరించింది

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- ఏప్రిల్ 27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ
- సభా స్థలిని పరిశీలించిన కేటీఆర్, భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడి
- ప్రభుత్వ విద్యుత్‌పై నమ్మకం లేదని, 200 జనరేటర్లు ఏర్పాటు చేస్తున్నామన్న కేటీఆర్
- సభలో కాంగ్రెస్, బీజేపీలపై కేసీఆర్ ప్రసంగిస్తారని వెల్లడి
- పహెల్గాం ఉగ్రదాడి మృతులకు బీఆర్ఎస్ నేతల నివాళి



హైదరాబాద్,ఏప్రిల్23,(నిజం చెపుతాం)బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటివరకు సహకరించిందని, సభ ముగిసే వరకు ఇదే సహకారం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు.

ప్రభుత్వ వ్యతిరేక పోరాట సభ కాదని, కేవలం పార్టీ వార్షికోత్సవాన్ని శాంతియుతంగా జరుపుకుంటున్నామని తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ ఏప్రిల్ 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించ తలపెట్టిన రజతోత్సవ బహిరంగ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. పార్టీ నేతలతో కలిసి సభాస్థలిని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ అస్థిత్వాన్ని కేసీఆర్ హిమాలయాల స్థాయికి తీసుకెళ్లారని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా వారు గులాబీ జెండా వైపే చూస్తున్నారని, బీఆర్ఎస్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని కేటీఆర్ అన్నారు.వరంగల్ గడ్డపై బీఆర్ఎస్ గతంలో అనేక విజయవంతమైన సభలు నిర్వహించిందని, ఇప్పుడు పార్టీ వార్షికోత్సవ సభకు కూడా ఇదే వేదిక కావడం సంతోషంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. సభకు లక్షలాదిగా ప్రజలు తరలివస్తారని అంచనా వేస్తున్నామని, సుమారు 40 వేల వాహనాలకు సరిపడా పార్కింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. వేసవి దృష్ట్యా 10 లక్షల మంచి నీటి బాటిళ్లు, 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతామని, వైద్య సేవలకు గాను 100 వైద్య బృందాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుత విద్యుత్ సరఫరాపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియడం లేదని అన్నారు. ప్రభుత్వ విద్యుత్‌పై నమ్మకం లేనందున, సభా కార్యక్రమాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందు జాగ్రత్తగా 200 జనరేటర్లను ఏర్పాటు చేసుకుంటున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు.

# పసిడి ప్రియులకు ఊరట..

- ఆల్ టైమ్ రికార్డు తర్వాత గణనీయంగా తగ్గిన బంగారం ధర
- 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడిపై సుమారు రూ. 3,000 క్షీణత
- బుధవారం నాడు బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల ధర రూ. 98,700
- అంతర్జాతీయ సానుకూల పరిణామాలే కారణమంటున్న నిపుణులు
- వెండి ధరలోనూ స్వల్ప తగ్గుదల నమోదు

రికార్డు స్థాయిలో దూసుకుపోయిన బంగారం ధరకు నేడు బ్రేక్ పడింది. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయి నుంచి పసిడి ధర గణనీయంగా తగ్గింది.



# తెలంగాణ ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల టైం టేబుల్ విడుదల

- మే 22 నుంచి 29వ తేదీ వరకు
- ప్రథమ ఇంటర్, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు ద్వితీయ ఇంటర్ పరీక్షలు
- జూన్ 3 నుంచి 6వ తేదీ వరకు రెండు సెషన్లలో ప్రాక్టికల్ పరీక్షలు
- జూన్ 9న ప్రథమ ఇంటర్, 10న ద్వితీయ ఇంటర్ విద్యార్థులకు 'ఇంగ్లిష్ ప్రాక్టికల్ పరీక్షలు




మిగతా 2వ పేజీలో..

# పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన భారత ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

మరో కీలక నిర్ణయంగా, అటారీ-వాఘా ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్‌ను తక్షణమే మూసివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికే చెల్లుబాటు అయ్యే అనుమతులతో సరిహద్దు దాటిన వారు 2025 మే 1వ తేదీలోగా ఇదే మార్గం గుండా తిరిగి తమ దేశాలకు వెళ్లవచ్చని సూచించారు. సార్క్ వీసా మినహాయింపు పథకం (ఎస్.వీ.ఈ.ఎస్.) కింద పాకిస్థానీయులకు వీసాలు నిలిపివేశారు. గతంలో జారీ చేసిన ఎస్.వీ.ఈ.ఎస్. వీసాలను రద్దు చేశారు. ప్రస్తుతం ఆ వీసాపై భారత్‌లో ఉన్న పాక్ జాతీయులు 48 గంటల్లో దేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు.ఇంకా, న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్‌లోని నేవల్, ఎయిర్ అడ్వైజర్లను 'పర్సన నాన్ గ్రాటా' (అవాంఛనీయ వ్యక్తులు)గా ప్రకటించారు. వారు వారం రోజుల్లోగా భారత్ విడిచి వెళ్లాలని ఆదేశించారు. దీనికి ప్రతిగా ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ నుంచి నేవీ, ఎయిర్ అడ్వైజర్లను భారత్ ఉపసంహరించుకోనుంది. ఇరు దేశాల హైకమిషన్లలో ఈ పోస్టులు రద్దయినట్లేనని ప్రకటించారు. ఈ అధికారుల సహాయక సిబ్బంది ఐదుగురిని కూడా ఇరువైపులా వెంటనే ఉపసంహరించనున్నారు. ఇరు దేశాల హైకమిషన్లలోని మొత్తం సిబ్బంది సంఖ్యను ప్రస్తుతమున్న 55 నుంచి 30కి తగ్గించనున్నారు. ఈ తగ్గింపు ప్రక్రియ 2025 మే 1వ తేదీ నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు.సీసీఎస్ సమావేశంలో భద్రతా పరిస్థితులను సమీక్షించి, భద్రతా దళాలను అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినట్లు విక్రమ్ మిస్రీ తెలిపారు. పహల్గామ్ దాడికి పాల్పడిన వారిని, వారికి సహకరించిన వారిని చట్టం ముందు నిలబెడతామని స్పష్టం చేశారు. ఇటీవల తహవ్వూర్ రాణాను అప్పగించిన తరహాలోనే, ఉగ్రవాద చర్యలకు పాల్పడిన వారిని, కుట్ర పన్నిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన నొక్కి చెప్పారు. జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు విజయవంతంగా జరగడం, ఆ ప్రాంతం ఆర్థిక వృద్ధి వైపు పయనిస్తున్న తరుణంలో ఈ దాడి జరగడాన్ని సీసీఎస్ తీవ్రంగా పరిగణించిందని మిస్రీ వివరించారు.

# పహల్గామ్ దాడి: భారత్‌కు ప్రపంచ దేశాల సంఘీభావం

మొదటిపేజీ తరువాయి..

జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద పర్యాటకులపై జరిగిన దారుణ ఉగ్రదాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఈ హేయమైన చర్యలో పదుల సంఖ్యలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల పలు దేశాధినేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కష్టకాలంలో భారత్‌కు అండగా ఉంటామని, ఉగ్రవాదంపై పోరులో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని స్పష్టం చేశారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ బుధవారం స్పందిస్తూ, పహల్గామ్‌లో జరిగినది హేయమైన ఉగ్రదాడి అని పేర్కొన్నారు. వివిధ వర్గాలకు చెందిన అనేక మంది స్త్రీ, పురుషులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాల దుఃఖాన్ని పంచుకుంటున్నామని, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్-నోయెల్ బారోట్ కూడా ఈ అమానవీయ దాడి నేపథ్యంలో భారత్‌కు తమ సంపూర్ణ సంఘీభావం ఉంటుందని స్పష్టం చేశారు.ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ నేరుగా భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. జమ్మూ కశ్మీర్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. అమాయక పౌరుల ప్రాణాలను బలిగొన్న ఈ అర్థరహిత హింస యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆస్ట్రేలియా, భారత్ మంచి మిత్రులని, ఈ క్లిష్ట సమయంలో భారత్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని అల్బనీస్ హామీ ఇచ్చారు. ఉగ్రవాదంపై పోరులో సహకారం అందిస్తామని తెలిపారు.మారిషస్ ప్రధాని నవీన్ రామ్‌గులామ్ కూడా ప్రధాని మోదీకి ఫోన్ చేసి, పహల్గామ్ దాడిని పిరికిపంద చర్యగా ఖండించారు. అమాయకుల హత్య పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ దుఃఖ సమయంలో భారత ప్రజలకు అండగా ఉంటామని, ఉగ్రవాదంపై పోరులో ఇరు దేశాలు ఐక్యంగా నిలుస్తాయని రామ్‌గూలమ్ స్పష్టం చేసినట్లు విదేశాంగ శాఖ తెలిపింది.న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ సైతం కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి గురించి తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంతమంది ప్రాణాలు కోల్పోవడం దిగ్భ్రాంతికరమని, ఈ కష్ట సమయంలో న్యూజిలాండ్ ప్రజల ఆలోచనలు భారత ప్రజలతోనే ఉన్నాయని ఆయన 'ఎక్స్' లో పేర్కొన్నారు. సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్ కూడా పహల్గామ్ దాడి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని సింగపూర్ తీవ్రంగా ఖండిస్తుందని, ఈ సమయంలో భారత్‌కు అండగా నిలుస్తామని తెలిపారు.మంగళవారం నాడు పహల్గామ్ సమీపంలోని బైసరన్ లోయ ప్రాంతంలో పర్యాటకులపై ఈ దాడి జరిగింది. సమీపంలోని దట్టమైన అడవుల నుంచి వచ్చిన ఉగ్రవాదులు పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో పదుల సంఖ్యలో పర్యాటకులు మరణించగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో జరిగిన అత్యంత దారుణమైన దాడుల్లో ఇది ఒకటిగా భావిస్తున్నారు. పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్) ఈ దాడికి బాధ్యత వహించినట్లు ప్రాథమిక నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, దీనిపై అధికారిక ధృవీకరణ ఇంకా రావాల్సి ఉంది.ఈ దాడి నేపథ్యంలో జమ్మూ కశ్మీర్‌లో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. లోయ వ్యాప్తంగా కీలక ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసి, అదనపు బలగాలను మోహరించారు.

# జపాన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న రేవంత్ రెడ్డి, బృందం

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ నెల 16వ తేదీన రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనకు వెళ్లింది.అక్కడ వివిధ కంపెనీలతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించింది. ఈ క్రమంలో రూ. 12,062 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ పెట్టుబడుల ద్వారా తెలంగాణ యువతకు సుమారు 35,000 ఉద్యోగ అవకాశాలు వస్తాయని ప్రభుత్వం తెలిపింది.జపాన్‌కు చెందిన మారుబెని కంపెనీ హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసేందుకు ఒప్పందం చేసుకుంది. రూ. 1,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఎన్టీటీ డేటా, నెయిసా సంస్థలతోనూ తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఆ సంస్థలు రూ. 10,500 కోట్ల పెట్టుబడులతో హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నాయి.

# పసిడి ప్రియులకు ఊరట... భారీగా తగ్గిన బంగారం ధర

మొదటిపేజీ తరువాయి..

రికార్డు స్థాయిలో దూసుకుపోయిన బంగారం ధరకు నేడు బ్రేక్ పడింది. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయి నుంచి పసిడి ధర గణనీయంగా తగ్గింది. దేశీయ బులియన్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర సుమారు రూ. 3,000 వరకు దిగిరావడం పసిడి కొనుగోలుదారులకు కొంత ఊరటనిచ్చింది.బుధవారం ఉదయం 11 గంటల సమయానికి బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 98,700 వద్ద ట్రేడ్ అయింది. బంగారం బాటలోనే వెండి ధర కూడా స్వల్పంగా తగ్గింది. కిలో వెండి ధర బులియన్ మార్కెట్‌లో రూ. 98,720 గా నమోదైంది.అంతకుముందు రోజు, మంగళవారం నాడు మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో జూన్ నెల డెలివరీ కాంట్రాక్టు బంగారం ధర ఇంట్రాడేలో రూ. 99,358 వద్ద సరికొత్త రికార్డును సృష్టించిన విషయం తెలిసిందే. అయితే, బుధవారం ట్రేడింగ్‌లో ఈ ధర కూడా తగ్గుముఖం పట్టింది. ఉదయం రూ. 96,500 వద్ద ప్రారంభమైన ధర, ఒక దశలో రూ. 95,457 కనిష్ఠ స్థాయిని తాకింది. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా ఔన్సు పసిడి ధర 3,320.40 డాలర్లకు తగ్గింది. మంగళవారం నాడు ఈ ధర 3,467 డాలర్లుగా ఉంది.ప్రపంచ మార్కెట్‌లో చోటుచేసుకున్న పరిణామాలే దేశీయంగా బంగారం ధర తగ్గడానికి కారణమని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాతో వాణిజ్య ఒప్పందంపై సానుకూలంగా మాట్లాడటంతో అమెరికా స్టాక్ మార్కెట్లు పుంజుకున్నాయని, డాలర్ విలువ కూడా బలపడిందని వారు తెలిపారు. సాధారణంగా డాలర్ బలపడితే, బంగారం వంటి సురక్షిత పెట్టుబడులకు ఆదరణ తగ్గుతుంది. ఈ పరిణామాలన్నీ బంగారం ధరపై ఒత్తిడి పెంచాయని నిపుణులు చెబుతున్నారు.

# 35 ఏళ్లలో తొలిసారి... ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కశ్మీర్ లోయలో తీవ్ర నిరసనలు

మొదటిపేజీ తరువాయి..

గత 35 ఏళ్లలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కశ్మీర్‌లో ఇలాంటి సంపూర్ణ బంద్ జరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా వీధుల్లోకి వచ్చి ఈ రక్తపాతాన్ని తీవ్రంగా ఖండించారు. పౌర సమాజ సభ్యులు, వ్యాపార సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, సాధారణ పౌరులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. బాధితులకు, వారి కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని తక్షణమే గుర్తించి కఠినంగా శిక్షించాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఇలాంటి హింసాత్మక చర్యలను ఏమాత్రం సహించరాదని నిరసనకారులు అధికారులను డిమాండ్ చేశారు. శాంతి, న్యాయం, మత సామరస్యానికి కశ్మీరీలు కట్టుబడి ఉన్నారని ఈ నిరసన ప్రదర్శన చాటి చెప్పింది.మరోవైపు, కశ్మీర్‌లోని అన్ని పాఠశాలల్లోనూ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. బుధవారం ఉదయం అసెంబ్లీల సమయంలో మరణించిన పర్యాటకుల ఆత్మశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు, సంతాప సమావేశాలు నిర్వహించారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత కశ్మీర్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయింని ఒమర్ చెప్పారు: ఖర్గేఈ దాడి ప్రభావం స్థానిక పర్యాటక ఆధారిత ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. గత కొన్నేళ్లుగా కశ్మీర్‌లో పర్యాటక రంగం క్రమంగా పుంజుకుంటున్న తరుణంలో ఈ దాడి జరగడం గమనార్హం. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బెంగళూరులో మాట్లాడుతూ, పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత కశ్మీర్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తనకు తెలిపారని వెల్లడించారు."వేసవి కాలం ఇప్పుడే ప్రారంభమైంది, పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శించడం మొదలుపెట్టే సమయం ఇది. కశ్మీర్‌కు పర్యాటకమే ప్రధాన ఆదాయ వనరు. వారు పూర్తిగా పర్యాటక ఆదాయంపైనే ఆధారపడతారు. ఈ దాడితో ఈ ఏడాది ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందని, పర్యాటకమే ప్రధాన జీవనాధారం అయినందున తాము తీవ్రంగా దెబ్బతిన్నామని ఒమర్ అబ్దుల్లా చెప్పారు" అని ఖర్గే వివరించారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రభుత్వ యంత్రాంగం సహకరించింది: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ అతిపెద్ద బహిరంగ సభగా నిలిచిపోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కేసీఆర్‌ను చూసేందుకు, ఆయన ప్రసంగాన్ని వినేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, ముఖ్యంగా రైతులు ఎడ్లబండ్లపై కూడా సభకు తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ తెలిపారు. ఈ సభ వేదికగా కేసీఆర్... కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరును, బీజేపీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తారని చెప్పారు. ఏప్రిల్ 27న రాష్ట్రంలోని 12,796 గ్రామ పంచాయతీలలో పార్టీ జెండా ఆవిష్కరించి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

**పహల్గాం మృతులకు నివాళి...**

అంతకుముందు, జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతలు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు.

# తెలంగాణ ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల టైం టేబుల్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్: నిన్ననే ఇంటర్ ఫలితాలు ప్రకటించిన తెలంగాణ ఇంటర్ బోర్డు తాజాగా ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు షెడ్యూల్ విడుదల చేసింది. మే 22 నుంచి 29వ తేదీ వరకు ఉదయం, మధ్యాహ్నం వేళల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ప్రథమ ఇంటర్, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు ద్వితీయ ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఓ ప్రకటనలో తెలిపారు.ఇంటర్ ఒకేషనల్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు సైతం ఇదే టైం టేబుల్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. అలాగే, జూన్ 3 నుంచి 6వ తేదీ వరకు రెండు సెషన్లలో ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయన్నారు. జూన్ 9న ప్రథమ ఇంటర్, 10న ద్వితీయ ఇంటర్ విద్యార్థులకు 'ఇంగ్లిష్ ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయి. సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజు చెల్లించేందుకు ఏప్రిల్ 30 తుది గడువు అని పేర్కొన్నారు.మే 12 నుంచి ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలుమరోవైపు, ఏపీలో మే 12 నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించబోతున్నట్లు ఏపీ ఇంటర్ బోర్డు ఇటీవల ప్రకటించింది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మే 12 నుంచి మే 20 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రాక్టికల్ పరీక్షలు మే 28 నుంచి జూన్ 1 వరకు జరగనున్నాయి. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష జూన్ 4న, పర్యావరణ విద్య జూన్ 6న నిర్వహించనున్నట్లు అధికారులు ఇది వరకి తెలిపారు

# రైతులు ఎవరు అధైర్యా పడొద్దు....

## - రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం ఉంది : ఏ ఎం సి చేర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి.

తుర్కపల్లి, ఏప్రిల్ 23(నిజం చెపుతాం) :రైతులు ఎవరు అధైర్యా పడొద్దు, రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం ఉందని అన్నారు ఆలేరు మార్కెట్ కమిటీ చేర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి.బుధవారం నాడు పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో మండలం లోని వీరారెడ్డి పల్లి , వాసలమర్రి ,నాగయిపల్లి, చిన్న లక్ష్మాపూర్, ముల్కలపల్లి, తుర్కపల్లి గ్రమలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కేంద్రాలను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులు ఎవరు అధర్య పడవద్దని,దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.నాణ్యమైన ధాన్యన్ని తెచ్చి మద్దతు ధర పొందాలని, ఇంత ముందు లారీలు వచ్చి ధాన్యం లోడ్ అయేవరకు రైతులకు బాధ్యత ఉండేది ఇప్పుడు అలాంటి ఇబ్బంది లేదని, ధాన్యం కంఠ వేసేంత వరకు రైతుల బాధ్యత అని, తరవాత సెంటర్ నిర్వాహకులాదే బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చేర్మన్ నర్సింహా రెడ్డి, మాజి సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప,మాజి ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్,ఆకుల శేఖర్,బాలు యాదవ్,మల్లేష్, మల్లేష్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం


యాదగిరిగుట్ట,ఏప్రిల్23 (నిజంచెపుతాం) పహల్గామ్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాలుపులకు నిరసనగా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రం బస్టాండ్ చౌరస్తా వద్ద యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆధ్వర్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ. నిన్న జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లోని బైసరిన్ వ్యాలీ లో హిందూ టూరిస్టులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి 27 మందిని కాల్చి చంపారని, కేవలం మతం ఆధారంగా ఉగ్రవాదులు అమాయక హిందువులను హత్య చేయడం సిగ్గుచేటు ఇదొక పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఎదురుగా ఎదుర్కనే దమ్ము లేక జమ్మూ కాశ్మీర్లో అంతర్గత దాడులకు పాల్పడుతూ హిందువుల మృతికి కారణమైన



వారిని ఉక్కు పాదంతో అణచి వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యనారాయణ,పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి,జెల్లా భానుచందర్,బంధారపు మల్లేష్ ,దొమ్మాట ప్రభాకర్,బోడ బుచ్చిబాబు,మందోజి నరేష్ ,సుదుగు రాజిరెడ్డి,సీనియర్ నాయకులు బెలిదే అశోక్,చిత్తర్ల కృష్ణ,సురేష్, శ్రీశైలం, దేవేందర్,సుధ గాని శివ,నరేష్ , ప్రవీణ్ ,భాను, శ్యామ్,అభిషేక్ ,సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చదువుకు పేదరికం అడ్డుకాదని నిరూపిస్తున్న కూతుర్లు

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్23,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మేకని రామకృష్ణ-సుజలత దంపతులకు ముగ్గురు కుమార్తెలు.పెద్దమ్మాయి అక్షిత,రెండోఅమ్మాయి రక్షిత,మూడో అమ్మాయి దీక్షిత.మగ్గం నేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న రామకృష్ణ అమ్మాయిలు అని చిన్నచూపు చూడకుండా వారిని కష్టపడి చదివిస్తున్నాడు.ముగ్గురిని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేయిచాడు తర్వాత ముగ్గురిని స్థానిక మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాడు పెద్దమ్మాయి ఎంపీసీ లో మంచి మార్కులు సాధించి ప్రస్తుతం 5 ఐదు సంవత్సరాల నుండి ఇంటగ్రేటెడ్ కోర్స్ చేస్తుంది.రెండో అమ్మాయి గతసంవత్సరం ఎంపీసీ లో మంచి మార్కులు తెచ్చుకొని ప్రస్తుతం కర్నూల్ సిల్వర్ జూబ్లి కాలేజిలో డిగ్రీ చేస్తుంది.మూడో అమ్మాయి దీక్షిత ప్రస్తుతం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్నది నిన్న ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో దీక్షిత 440 మార్కులకుగాను 421 మార్కులు సాధించి బైపిసి గ్రూపులో ప్రథమ స్థానంలో నిలిచింది తన కూతురు సాధించిన మార్కులకు తల్లితండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.అలాగే దీక్షతను కళాశాల ప్రిన్సిపాల్,అద్యాపక సిబ్బంది అభినందించారు.



TELANGANA BOARD OF INTERMEDIATE EDUCATION, HYDERABAD
Intermediate Public Examination, MARCH-2025, First Year (General)
Memorandum of Marks

REGD NUMBER : 2551106152
NAME : MEKANI DEEKSHITHA
FATHER'S NAME : MEKANI RAMAKRISHNA
MOTHER'S NAME : MEKANI SUJALATHA
(BID: G255100534 )
DIST/COLLEGE CODE : 51/ 51010 CAT : 1 COM : 17
GENDER : FEMALE MEDIUM : ENGLISH PH CODE: -

| | | PART-I | | PART-II | PART-III | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| YEAR | SUBJECT | ENGLISH | | HINDI | BOTANY | ZOOLOGY | PHYSICS | CHEMISTRY |
| | | THEORY | PRACTICAL | | | | | |
| 1st YEAR | Max Marks | 80 | 20 | 100 | 60 | 60 | 60 | 60 |
| | Marks Secured | 71 P | 20 P | 93 P | 58 P | 59 P | 60 P | 60 P |

GRAND TOTAL: 421 GRAND TOTAL : (in words) *FOUR**TWO***ONE*

Env.Edn.Exam:Qualified

RESULT: A GRADE DATE: 22-04-2025

NOTE:
A GRADE >=75%
B GRADE >=60% AND <75%
C GRADE >=50% AND <60%
D GRADE >=35% AND <50%
(Eligibility rules overleaf)

CONTROLLER OF EXAMINATIONS

NOTE: This is computer generated memorandum of marks

# దేశానికి అన్నం పెట్టే రైతన్నకు కష్టాలు...







**- రైతులకు సౌకర్యం లేని కొనుగోలు కేంద్రాలు.**

**- కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న సిబ్బంది నిర్లక్ష్యమా... ప్రభుత్వ నిర్లక్ష్యమా...**

ఆలేరు ఏప్రిల్ 23 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం రైతన్నల వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను పెంపొందించడం కోసం,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సంక్షేమ పథకాలు అందించడం చాలా సంతోషకరమైన విషయమని ఇందులో భాగంగా రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడంలో కూడా రైతులు సంతోషాన్ని వ్యక్తం చేయడం చేస్తున్నారని కానీ ఇటీవల వాతావరణం కారణంగా ఈదురు గాలులు,దుమ్ము దుమారంతో కురుస్తున్నటువంటి వర్షాలకు రైతులకు కొంత భాగంగా నష్టం జరుగుతుంది.ముక్కారు పంటలు కష్టపడి గింజ గింజను పండించి ఆ పంటను రాశులు పోసి,కొనుగోలు కేంద్రంలో రైతులు ఎండకు వానకు పడుతున్న కష్టాలు ఇంత అంతా కాదు చెప్తే చరిత్ర అవుతుంది.ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న కష్టాలు చెప్పక తప్పడం లేదు,యాదాద్రి జిల్లా పరిధిలోని పాక్స్, ఐకెపి,ఎఫ్.పీ.ఓలు ప్రభుత్వ సహకారంతో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ కు సంబంధించిన అన్ని మండల ప్రాంత గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రారంభించడం జరిగింది.రైతులు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి వ్యవసాయాన్ని సాగు చేసి పంట పండిస్తే ఆ పంటను వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో కుప్పలు పోసిన పంట పెట్టుబడి చేతికి వస్తుందో లేదో కానీ ఆ రైతు వరి కొనుగోలు కేంద్రంలో రోజు వడ్ల కుప్ప చుట్టూ తిరగ తప్పడం లేదు.ఇంతలోగా ఆకాశంలో మెరుపులు ఉరుములు కవర్ల కోసం సెంటర్ ఇంచార్జి చుట్టూ తిరుగుతూ...అబ్బో ఈ బాధలు దేవుని కూడా రావద్దు అని రైతులు తలలు పట్టుకుని ఏడుస్తున్నారు. విషయనికి వచ్చేసరికి రైతు కొనుగోలు కేంద్రంలో పడుతున్న పాట్లు అంతా ఇంతా కాదు,వ్యవసాయ అధికారి వచ్చి తేమ శాతం లేదని చెప్పడం ఒక ప్రక్క మరో ప్రక్క వర్షాలు తేమ శాతం కోసం ఎర్రటి ఎండల రైతన్నల ఇంతా అంతా కాదు చివరకు తేమ శాతాన్ని పాస్ చేసిన తర్వాత తూకం వేయడానికి గోనె సంచుల కోసం ఇంచార్జి చుట్టూ తిరుగుతూ...తూకం వేయమని హమాలీల చుట్టూ తిరుగుతే తీరా హామాలీలు ఒక్కో రైతు దగ్గర నుండి వడ్లు పెట్టాలి అంటూ డిమాండ్ చేస్తున్నారు.అలాగే హామీలీలకు ఒక్కో బస్తాకు ముప్పై రూపాయలు వసూలు చేస్తున్నారు అంటూ రైతుల లబో దీబో మంటున్నారు.రైతు కొనుగోలు కేంద్రంలో కుప్ప పోసి చూస్తుండగా15 రోజులు గడిచిన రైతు పోసిన ధాన్యం కుప్పలు కొనుగోలు జరిగి మిల్లుకు పోకపోయే అబ్బ పంట పండించి,దేశ ప్రజలందరికీ కడుపు నింపే రైతుకు ఇన్ని కష్టాలా అంటూ కేంద్రంలో రైతులు ఎండలో చెప్పుకుంటూ బోరున విలపిస్తున్నారు.ప్రభుత్వ అధికారులు వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించే ముందు కొనుగోలు సెంటర్ నిర్వహించే సంస్థలకు సెంటర్ ఇన్చార్జిలకు,కొనుగోలు కేంద్రంలో వాన కవర్ల,త్రాగు నీరు,ఓ.ఆర్.ఎస్ పాకెట్స్ అందుబాటులో పెట్టాలని సెంటరు ఇంచార్జి లకు చెప్పినా,ఆలేరు వ్యవసాయ మార్కెట్ లో ప్రభుత్వం సహకారంలో నిర్వహిస్తున్న ప్రైవేట్ సంస్థ అధికారులు సెంటర్ ఇంచార్జిలు,రైతులు వారిని వర్షం పడేటట్టు ఉంది ఒక వాన కవర్ ఉంటే ఇవ్వండి సారు అని బతిమాలి అడుగుతే ఇప్పుడు మా దగ్గర కవర్లు లేవు అయిపోయినవి అంటూ బాధ్యతలేని సమాధానం చెబుతున్న కొనుగోలు సిబ్బంది.రైతులు ధాన్యం తడిసేటట్టు కనీసం ఒక్కటన్నా చూడండి ధాన్యం తడుస్తుంది అని బతిమిలాడిన వినిపించుకోవడం లేదు.మా మార్కెట్ రైతుల ధాన్యం మీద వారు కమిషన్లు తీసుకుంటూ రైతుల పట్ల ఎలాంటి జాలి లేకుండా ప్రవర్తిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం ప్రారంభించే ముందు కొనుగోలు కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని చెప్పి కానీ ఇక్కడకు వచ్చి చూస్తే మా రైతుని పట్టించుకునే నాథుడే లేదని అన్నారు.మార్కెట్లో రైతులు తేమ శాతం తగ్గించడం కొరకు ఎర్రని ఎండలో పనులు చేసుకొని కనీసం త్రాగు నీరు సౌకర్యం కూడా సరిగ్గా లేదు,మేము అన్నంతో పాటు వాటర్ బాటిల్ తీసుకుని వస్తున్నారని రైతులు వినిపిస్తున్నారు.ఇక్కడ వాటర్ ఉన్నాయి కదా అని అడిగితే సమాధానం ఎలా చెప్తున్నారు,వాళ్ళు ఏర్పాటు చేసిన నీళ్లు ఎండకు బాగా వేడిగా ఉంటున్నాయి.వేడిగా ఉన్నా సరే తాగుదామంటే ఆ నీటి చుట్టూ తిరుగుతూ కోతులు మూతులు పెడుతున్నాయని అందువల్ల ఆ నీటిని మేము తాగలేకపోతున్నామని రైతులు తెలిపారు.కొనుగోలు కేంద్రం నడిపించే సంస్థ సిబ్బంది వారి ఇంచార్జిల నిర్లక్ష్యం చాలా వరకు కనిపిస్తుంది.ఆలేరు నియోజక వర్గ రైతన్నలకు నిత్యం వ్యవసాయ సమస్యలను పరిష్కరించే విధంగా ఉన్న ఆలేరు వ్యవసాయ మార్కెట్ కు సంబంధించిన రైతులకు ఎలాంటి ఉపయోగం లేదాని ప్రైవేట్ సంస్థలకు కొనుగోలు కేంద్రాలు ఇస్తే ప్రభుత్వానికి నష్టం తప్ప లాభం ఏమీ లేదని ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే గుర్తించాలని ప్రజలు అక్కడి ప్రాంత రైతన్నలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్లు స్పందించి సంబంధిత కొనుగోలు కేంద్రాన్ని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ స్వయంగా నిర్వహించే విధంగా చేసి వచ్చే లాభాన్ని మార్కెట్ కమిటీకి వెళ్లే విధంగా చూడాలని రైతన్నలు ఆరోపిస్తున్నారు.

# 10వ తరగతిలో 82.24 శాతం ఉత్తీర్ణత...

**- కాకినాడ జిల్లాకు 15వ స్థానం**

**- డీఇఓ రమేష్...**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 23:-రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో కాకినాడ జిల్లా 82.204% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 15 స్థానం లభించిందని కాకినాడ జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్ పేర్కొన్నారు. ఈ ఫలితాలు తనకు సంతృప్తి ఇచ్చాయని పదవ తరగతి ఉత్తీర్ణత అయిన విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం డిఇఓ తన ఛాంబర్లో విలేకరులతో సమావేశం నిర్వహించి పదో తరగతి పరీక్ష ఫలితాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో కాకినాడ జిల్లా 15వ స్థానంలో దక్కడం కొంత బాధాకరమైన ఫలితాలు మాత్రం వస్తాయనిచ్చారని చెప్పారు. ఈ పరీక్షలకు బాలురు 13వేల 708 బాలికలు 13వేల 660 మందితో మొత్తం 27 వేల 368 మంది హాజరయ్యారన్నారు. వారిలో బాలురు 10వేల మంది 850 మంది బాలికలు 11వేల 658 మందితో మొత్తం 22వేల 508 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. బాలురలో 79.15 బాలికల్లో 85.34తో మొత్తం 82.24శాతం ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఉత్తీర్ణత సాధించని విద్యార్థులు దిగులు పడవద్దని వారికి మరో అవకాశం ఉందని అందువల్ల పట్టుదలతో చదవాలని డీఈవో సూచించారు. ఈ సమావేశంలో పరీక్షల నిర్వహణ సహాయ కమిషనర్ వి రాజశేఖర్, డిసిఇబి కార్యదర్శి ఎం వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# పదిలో భాష్యం విద్యార్థిని నేహాంజనికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 23: -కాకినాడలోని భాష్యం స్కూల్ పదో తరగతి విద్యార్థిని యాళ్ల నేహాంజనికి రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంక్లో ఉత్తీర్ణత సాధించింది. ఈ సందర్భంగా భాష్యం కాకినాడ శాంతినగర్ శాఖ ప్రిన్సిపల్ వల్లూరి గోవిందరాజు బుధవారం ఈ విషయాన్ని తన స్కూల్లో విలేకరులకు వివరించి సంబరాలు నిర్వహించారు. అలాగే సామర్లకోటకు చెందిన లక్ష్మీ సాయి హర్షిత 600 మార్కులు గాను 596, లక్ష్మీప్రసన్న 600కి 595, మహి శ్రీ వైష్ణవి 600కి 592, డి భువన 600కి 592, బీడీ ప్రసన్న 600కి 592, రాకేష్ 600కి 591 మార్కులు సాధించినట్లు చెప్పారు. ఇంకా అనేకమంది విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించడం పట్ల గోవిందరాజు హర్షం వ్యక్తం చేశారు. తాను ఐటిఐలో చేరి ఐఏఎస్ సాధించటమే లక్ష్యంగా చదువుతానని స్నేహాంజని మీడియాకు తెలిపింది. అనంతరం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలిచ్చి అభినందించారు. ఇంతటి ఉత్తీర్ణ సాధించిన పట్ల ఉపాధ్యాయులను, సిబ్బందిని గోవిందరాజు అభినందించారు.

# మే 2 నుండి రాష్ట్రస్థాయి బీచ్ కబడ్డీ పోటీలు...




కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు)ఏప్రిల్ 23: వచ్చే నెల 2వ తేదీ నుంచి కాకినాడలోని సూర్యారావుపేట ఎన్టీఆర్ బీచ్ తీరంలో రాష్ట్రస్థాయి బీచ్ కబడ్డీ పోటీల నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు సంబంధించి కాకినాడలోని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వర రావు (నానాజీ)తన కార్యాలయంలో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించి వెల్లడించారు. మే 2వ తేదీ నుంచి 4 వరకు జరిగే ఈ ఆటల పోటీలకు 13 పురుష, 13 మహిళల జట్టులతో కలిపి మొత్తం 26 జట్లు హాజరవుతాయన్నారు. సుమారు 45 మ్యాచులు జరిగే ఈ పోటీల్లో 208 మంది వరకు క్రీడాకారులు తోపాటు మొత్తం 400 మంది ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి జాతీయ స్థాయిలో ఎంపికకు అవకాశం ఉంటుందని నానాజీ చెప్పారు తమ కూటమి ప్రభుత్వంలో క్రీడాకారుల రిజర్వేషన్ రెండు నుంచి మూడు శాతం పెంచిందని తెలిపారు. గెలుపొందిన విజేతకు 10 లక్షల వరకు మొదటి బహుమతి ఉంటుందన్నారు. ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరవుతారని నానాజీ తెలిపారు. రాష్ట్రస్థాయి ఈ పోటీలకు కాకినాడ బీచ్లో ఆడడం ఆనందకరమన్నారు. ఈ సమావేశంలో కాకినాడ రూరల్ ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు జీ వెంకటరెడ్డి, నాయకులు పెంకే శ్రీనివాస బాబా, చప్పిడి వెంకటేశ్వరరావు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# నరహంతకుల అంతు చూడాల్సిందే...

**- రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం, ఏప్రిల్ 23,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.జమ్మూ కాశ్మీర్ లోఉగ్రదాడి జరగటం పాశవిక చర్య అని, ఉగ్రదాడికి పాల్పడిన నరహంతకుల అంతు చూడాల్సిందే నని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలని కేంద్ర ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్ ను ఎన్నో ప్రయత్నాలు చేస్తోందని అన్నారు.పర్యాటకులతో కళ కళ లాడుతున్న జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో ఉగ్రదాడి జరగటం దిగ్భ్రాంతి కలిగించిందని చెప్పారు.ఇది అత్యంత అటవికమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు.ఉగ్ర దాడిలో 28 మంది పర్యాటకలు మరణించిన సంఘటన దురదృష్టకరమని అన్నారు.ఉగ్రదాదులకు పరోక్షంగా పాకిస్థాన్ దేశం సహకరిస్తుందని విమర్శించారు.ఎన్ని దెబ్బలు తిన్నా కుక్క తోక వంకర లాగ పాకిస్థాన్ బుద్ధి మారటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎట్టి పరిస్థితుల్లో దాడికి పాల్పడిన ఉగ్రవాదులను వదలకూడదని,మరోసారి ఇటువంటి దాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఉగ్రదాడి లో మృతిచెందిన వారి ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సమావేశంలో పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ పాషా,టిడిపి కార్పొరేటర్ అనిత,టిడిపి నాయకులు గోపు సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతాలు పిల్లలకు అన్నప్రసాలు నిర్వహించిన పాల్వాయి జితేందర్ రెడ్డి




మునుగోడు ఏప్రిల్ 23 (నిజం న్యూస్): పోషణ పక్షంలో భాగంగా మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలోని 8 అంగన్వాడి కేంద్రాలు కలిపి గ్రామపంచాయతీ ఆవరణంలో గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసాలు, అక్షరాభ్యాసాలు, నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రోత్సాహకం అందించిన పాల్వాయి జితేందర్ రెడ్డి తల్లి చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శాంత కుమారి, సిడిపిఓ లావణ్య కుమారి, టీచర్లు,పిల్లల తల్లులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రోత్సాహకం అందించి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాల్వాయి వినోద కి అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు...

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం




సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 23,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం నూతనంగా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎన్నికైన ఉబ్బు వెంకటయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్.ఈ సందర్భంగా ఆయన చైర్మన్ కు శాలువా కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# టెన్త్ ఫలితాల్లో సత్తా చాటిన మోడరన్ విద్యార్థులు



బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రామచంద్రపురం పట్టణంలో ఎస్ఎంటి జిఎండి మోడరన్ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి మాట్లాడుతూ....పి స్వాతి -582,ఆర్. ఎల్. సాహితి -576, ఎం ప్రసన్న -571,ఎస్. ఎల్. లాలస -569,ఎస్. ఎస్. మనోహర్ -567,ఎ. ఎస్. ఎస్. ప్రణతి -567,జి. ఎన్. సంయుక్త -567, మార్కులు సాధించినట్లు, ఇలా 500 పైబడి 32 మంది సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి రావు మాట్లాడుతూ... గ్రామీణ నేపథ్యంతో కూడిన తమ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగాఅత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత జి.వి. రావు, అకాడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి, ఎం చిట్టిబాబు , మోడల్ స్టాప్ అభినందించారు.

# న్యూ సెంచరీ స్కూల్ ఆవరణలో ఆంగ్లభాషా దినోత్సవం...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు )ఏప్రిల్ 23:న్యూ సెంచరీ స్కూల్లో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 23వ తేదీని ఆంగ్ల భాషా దినోత్సవం జరుపుకుంటారు. షేక్స్పియర్ జయంతిని పురస్కరించుకొని ఆధునిక ఆంగ్లంపై చేసిన ప్రయోగాన్ని స్కూల్లో పిల్లలకు అర్థమయ్యేల ఆంగ్లంలో మాట్లాడే విధానాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొన్న కన్స్యూమర్ కోర్ట్ జడ్జ్ చెక్క సుశీ పిల్లలకు తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలో ఎక్కడికి వెళ్ళినా ఇంగ్లీష్ ప్రాముఖ్యత పెరగడంతో పిల్లలు కు ఇంగ్లీష్ పై అవగాహన పెంచుకోవాలని ఇంగ్లీష్ ఇతర భాషల నుండి అనేక పదాలను కూడా స్వీకరించిందని. మాట్లాడే ఆంగ్లం ప్రాథమిక భాషగా మారిందని. అధికార భాషలలో అవగాహన గౌరవాన్ని పెంచే లక్ష్యంతో ఇంగ్లీషు ఏర్పాటు చేశారని ఒకటి కంటే ఎక్కువ భాషలు నేర్చుకుంటే మంచిదేనని. ప్రస్తుత పరిస్థితులలో ఇంగ్లీష్ నేర్చుకోవడం అవసరం అని మన మాతృ భాష తో పాటు ఇంగ్లీష్ పై కూడా పట్టు ఉండాలని. ఇంగ్లీష్ లో ప్రతి విద్యార్థి మెలకువలు నేర్చుకుని మాట్లాడే విధానాన్ని రాసే విధానాన్ని కూడా అలవర్చుకుని ఇప్పటి నుంచే సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకునే విధంగా ఉండాలని తద్వారా స్కూల్ కి అలాగే తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చే విధంగా ప్రతి విద్యార్థి ప్రయత్నించాలని స్కూలు ప్రిన్సిపల్ యస్,నీహారిక పిల్లలకు తెలిపారు, అలాగే ఏ రంగాల్లో స్థిర పడాలన్న ఇంగ్లీష్ ఒక సాధనంగా ఉపయోగ పడుతుందని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ సెంచరీ స్కూల్ యాజమాన్యంతో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముప్పవరపు వీరయ్య చౌదరి దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాను

**- ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు**



బాపట్ల ( నిజం చెపుతాం)సంతనూతలపాడు నియోజకవర్గం టీడీపీ నేత,పార్టీ అధికార ప్రతినిధి,నాకు అత్యంత అప్తుడు,పార్టీకి ఎంతో విధేయుడైన వీరయ్య చౌదరి హత్య వార్త నన్ను తీవ్రంగా కలిచి వేసింది. ఒంగోలులోని తన కార్యాలయంలో వీరయ్య చౌదరిని దుండగులు అత్యంత కిరాతకంగా నరికి చంపడం హేయమైన చర్య.. ఈ దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాను.వీరయ్య చౌదరి మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు. వారి ఆత్మకు శాంతి కలగాలని బాధాతప్త హృదయంతో ప్రార్థిస్తున్నాను. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నాను. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలాఅండగాఉంటుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు

# కృష్ణా జిల్లాలో 85.32 శాతం ఉత్తీర్ణత

**- 10 వ స్థానంలో కృష్ణా**
**- బాలురు కంటే బాలికలదే పైచేయి.**
**- బందరు టౌన్ ఫస్ట్ మౌనిక**



మచిలీపట్నం, ఏప్రిల్ 23,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.ఆంధ్రప్రదేశ్ లో పదవతరగతి పరీక్షా ఫలితాలు వెలువడ్డాయి.మార్చి 17 నుండి ఏప్రిల్ 1 వరకు పదవ తరగతి పరీక్షలు జరిగాయి.ఈ సంవత్సరం కృష్ణా జిల్లాలో 20,776 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.వీరిలో బాలురు 10,783 మంది కాగా,బాలికలు 9,993 మంది వున్నారు.బాలురు లో 8,998 విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా,బాలికల్లో 8,728 మంది ఉత్తీర్ణులు అయ్యారు.మొత్తం మీద 17,726 మంది విద్యార్థులు పాసయ్యారు.ఐతే బాలురు కంటే బాలికల్లోనే ఉత్తీర్ణత శాతం ఎక్కువ కావటం విశేషం.బాలురుల్లో 83.45 శాతం ఉత్తీర్ణత వుండగా,బాలికల్లో 87.34 శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది.మొత్తం మీద 85.32 శాతం ఉత్తీర్ణత సాధించటం జరిగింది.పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో కృష్ణాజిల్లాకు రాష్ట్రంలో 10 వ స్థానం లభించింది.గత సంవత్సరం 11 వ స్థానంలో వుండటం గమనార్హం. ఒక మెట్టు ఎక్కటం విశేషం.బందరు ఫస్ట్ అంగజాల మౌనిక:: మచిలీపట్నం ఈలోని మాస్టర్ ఇ.కె బాల భాను విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న అంగజాల మౌనిక పట్టణ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది.600 మార్కులకు గాను 595 మార్కులు సాధించి పట్టణంలోనే మొదటి స్థానంలో నిలవడం విశేషం. ఈ సందర్భంగా మౌనికను పాఠశాల ప్రిన్సిపాల్ సి. హెచ్. ఎస్. ఎన్. రాజు,పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.నిరంతరం కష్టపడి చదవటం ద్వారా,ఉపాధ్యాయుల సూచనలతో ఇన్ని మార్కులు సాధించ గలిగానని మౌనిక తెలిపింది.తాను ఈ స్థాయికి ఎదగడానికి సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపింది.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు..





**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

కాకినాడ జిల్లా పిఠాపురం నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 23 :గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఈనెల 25న పిఠాపురం నియోజకవర్గం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఇతర అధికారులతో కలిసి పిఠాపురం ఆర్ఆర్బిహెచ్ఆర్ పాఠశాలలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. ఈనెల 25న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం నియోజకవర్గం పర్యటన సందర్భంగా పిఠాపురంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం, రచ్చబండ కార్యక్రమం, మహిళ లబ్ధిదారులకు కుట్టు మిషన్లు, రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ వంటి కార్యక్రమాలలో ఆయన పాల్గొంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. హెలిప్యాడ్ ను పిఠాపురం ఆర్ఆర్బిహెచ్ఆర్ పాఠశాల మైదానంలో ఏర్పాటు చేయడం జరిగిందని, హెలిపాడ్ వద్ద ఏర్పాట్లను హౌసింగ్ పీడీ అధికారి పర్యవేక్షించాలని ఆదేశించారు. అదేవిధంగా ఆర్ఆర్బిహెచ్ఆర్ పాఠశాలలో నిర్వహించే రచ్చబండ కార్యక్రమం సక్రమంగా జరిగేందుకు అధికారులు కృషి చేయాలని ఈ కార్యక్రమాన్ని అవసరమైన ఏర్పాట్లను జిల్లా రెవిన్యూ అధికారి, డ్వామా పీడీ, కాకినాడ ఆర్డీవో పర్యవేక్షించాలన్నారు. యు కొత్తపల్లి గ్రామంలో నిర్మించనున్న నూతన టీటీడీ కళ్యాణ మండపం, గొల్లప్రోలు, చేబ్రోలు గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శంకుస్థాపన శిలాఫలకాల ఆవిష్కరణ ఉంటుందన్నారు. ఈ ఏర్పాట్లను జేడ్పీ సీఈవో చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం రథాలపేట అంబేద్కర్ సామాజిక భవనంలో బీసీ కార్పొరేషన్ ద్వారా మహిళల విద్యార్థులకు కుట్టు మిషన్లు, వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు యంత్ర పరికరాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఈ ఏర్పాటులను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, బీసీ కార్పొరేషన్ ఈడీ చూడాలన్నారు. అనంతరం పిఠాపురం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఏరియా ఆస్పత్రికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డీసీఎస్హెచ్ఎస్, ఏపీఎంఎస్ఐడిసి అధికారులు చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మీడియా ప్రతినిధులు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను సమాచార పౌర సంబంధాల అధికారులు చూడాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటున్నందున తగినంత తాగునీరు, బట్టర్ మిల్క్, ఇతర స్నాక్స్ ఏర్పాటు చేయాలన్నారు, ఉప ముఖ్యమంత్రి కాన్వాయ్ దగ్గర గ్రీవెన్స్ స్వీకరణ దగ్గర ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంచాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో ప్రతిష్టంగా బారికేడ్లను ఏర్పాటు చేయాలని రోడ్డు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ వద్ద విద్యుత్ స్తంభాలు పనులను విద్యుత్ శాఖ చూడాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఆయా ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. పోలీసు శాఖ ద్వారా బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను జిల్లా కలెక్టర్.. ఎస్పీ, జేసీ, సంబంధిత శాఖల అధికారులతో పరిశీలించి ఏర్పాటుకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, అదనపు ఎస్పీ ఎంజేవీ భాస్కర రావు, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, పాడా పీడీ ఏ.చైత్రవర్షిణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం

గూడూరు ప్రతినిధి ఏప్రిల్ 23 నిజం చెబుతాం గూడూరు మండలం దామరవంచ గ్రామ లో ఎంపీ యుపిఎస్ పాఠశాల యందు ,పాఠశాల చివరి రోజున తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం అయినది ఈ సమావేశాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవులలో విద్యార్థులను చెరువులకు, బావుల వద్దకు ఈతకు వెళ్ళనీయవద్దని అదేవిధంగా ఇంటి వద్దనే చిన్నచిన్న ఆటలు ఆడేలా చూడాలని, సెల్ ఫోన్ వాడకుండా చూడాలని, పిల్లలకు ఇంటి వద్ద చిన్న చిన్న వంట పనులు నేర్పించాలని అదేవిధంగా వార్తాపత్రికలు చదివేలా చూడాలని కథల పుస్తకాలు చదివేలాగా చూడాలని టీవీలలో వార్తలు ప్రోగ్రామ్స్ , క్విజ్ పోటీలు చూడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చింత బాలయ్య, రమేష్, వెంకన్న, సమ్మయ్య, కోటి, ఆదినారాయణ పాల్గొన్నారు , అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



# భూపారతి చట్టం 25, అవగాహన సదస్సు

**- జిల్లా కలెక్టర్, అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్, కె, వీర బ్రహ్మాచారి.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23,( నిజం న్యూస్).తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి – చట్టం 25, అవగాహన సదస్సు సోమవారం ఇనుగుర్తి, నెల్లికుదురు మండల కేంద్రం రైతువేదిక లలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.విరబ్రహ్మాచారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, ఏడి ల్యాండ్ సర్వే ఏ.నరసింహమూర్తి, స్థానిక తాసిల్దార్లు రవీందర్, కె రాజు, ఎంపిడిఓలు హరిప్రసాద్, బాలరాజులి తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన భూభారతి చట్టం 2025 ద్వారా రైతులకు సులభతరమైన, న్యాయమైన సేవలు అందుతాయని అన్నారు, ఈ చట్టంలో ఉచిత న్యాయ సేవలు, అందుబాటులో ఉన్నాయని, తమ సమస్యను దరఖాస్తు చేసుకునే సౌకర్యం ఉందని, వివిధ స్థాయిలలో నిర్ణీత సమయాలలో దరఖాస్తులను క్షేత్రస్థాయి లో పరిశీలించి రైతుకు న్యాయం చేయడం జరుగుతుంది అని అన్నారు,భూముల సమస్య సులభంగా పరిష్కారం కోసం మార్పులు చేర్పులు (వికేంద్రీకరణలు ) చేయడం జరుగుతుందన్నారు, గత ధరణి పోర్టల్ లలో రెవెన్యూ అధికారులకు ఏమాత్రం అధికారాలు, అవకాశం లేకుండా ఉండేదని తెలిపారు, %జూ%నూతన చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు,ప్రభుత్వ ఆదేశానుసారం త్వరలో గ్రామసభలు నిర్వహించి రైతుల నుండి తమ సమస్యల వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు,భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారి, మండల సర్వేయర్లను నియమించుకోవడం కోసం సన్నాహాలు చేస్తుందన్నారు,తద్వారా క్షేత్రస్థాయిలో నూతన రికార్డుల నిర్వహణకు సులభతరంగా ఉంటుందని సూచించారు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి, మాట్లాడుతూ, గత ధరణి సమయాలలో రైతులు చిన్న చిన్న భూ విషయాలకు చాలా ఇబ్బందులు పడేవారని అట్టి సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తెస్తే వారు ఏం చేయలేని పరిస్థితిలో ఉండేవారని గుర్తు చేశారు, ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ఓఆర్ చట్టం 2025, ద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన సేవలు అందిస్తామన్నారు,రెవెన్యూ సదస్సుకు హాజరైన కొంతమంది రైతులు అడిగిన ప్రశ్నలకు అదనపు కలెక్టర్, కలెక్టర్ సమాధానాలు ఇచ్చి రానున్న గ్రామసభల ద్వారా తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఇవ్వాల్సిందిగా కోరారు, సదస్సుకు హాజరైన రైతులు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం – 2025, మంచి నిర్ణయం అని రైతులు కొనియాడారు,ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాస్, స్థానిక డిప్యూటీ తాసిల్దారులు, పంచాయతీ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# "పహల్గం ఉగ్రదాడి తీవ్రంగా ఖండించదగినది" .

**- ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డా. జాటోత్ రామచంద్రు నాయక్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23,( నిజం న్యూస్)జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గం ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డా. జాటోత్ రామచంద్రు నాయక్ తీవ్రంగా ఖండించారు.ఈ దాడిలో అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, దేశంలో శాంతిని భంగపెట్టే చర్యలను ఎవ్వరూ సహించరాదని ఆయన స్పష్టం చేశారు."విదేశీయులు సహా పర్యాటకులపై జరిగిన ఈ దాడి మన దేశ విలువలకు,మన సంస్కృతికి నిదర్శనం కాదు.దీనికి పాల్పడిన ఉగ్రవాదులను గుర్తించి,తక్షణమే కఠిన శిక్ష విధించాలి" అని డా. రామచంద్రు నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ దాడిలో మరణించిన వారికి శ్రద్ధాంజలి అర్పిస్తూ,వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ఇటువంటి దాడులు మరల జరగకుండా కేంద్రం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థితిగతులను పరిశీలన

**- ఉప్పలపాడు, బాలాజీ పేట గ్రామపంచాయతీలలో,**
**సింగల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23,( నిజం న్యూస్).ఇల్లెందు శాసనసభ్యులు కనకయ్య ఆదేశాల మేరకు బుధవారం రోజున ఉప్పలపాడు, బాలాజీ పేట, ఉమ్మడి పంచాయతీలలో బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఉప్పలపాడులో 33 మంది ఇందిరమ్మ లబ్ధిదారులను, బాలాజీ పేటలో 45 మంది ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల స్థలాలను ఇళ్లను పరిశీలించారు. అనంతరం వారి జీవనశైలిని వారి కుటుంబ స్థితి గతులను బేరీజు చేసి నూతన గృహం నిర్మించగలరా లేదా అనే పూర్తి వివరాలను తెలుసుకున్నారు. ఈ పరిశీలన చైర్మన్ తో పాటు సింగల్ విండో డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, గాడుదుల కేతామల్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈర్ల వీరభద్రం, రాయల ఐలయ్య, మాజీ ఎంపీటీసీ చిత్తారి వెంకన్న, గుగులోత్ బిచ్చు, పానుగోత్ కబీర్, పానుగోత్ వెంకన్న, ఏనుగుల రాంరెడ్డి, మేఘ చారీ, కోడి చిన్న వీరన్న, పెద్ద వీరన్న, కోడి శ్రీను, హరికృష్ణ రెడ్డి, జ్వాలా లింగన్న, నరాల మోహన్ రావు, బాలాజీపేట గ్రామ అధ్యక్షుడు కోడి శ్రీనివాస్ గూగులోత్ భీముడు, గుండగాని రామనాథం, గూగులోతు భద్రు, చెక్కల కందగిరి, గండు శ్రీను, బైగళ్ల సురేష్, కాపారబోయిన వెంకన్న, చెక్కల కందిగిరి, కట్ల వీరభద్రం, కట్ల ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సభకు ఎడ్లబండ్లతో వస్తున్న రైతులకు స్వాగతం మాజీ మంత్రి, సత్యవతి రాథోడ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23,( నిజం న్యూస్).ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని సూర్యాపేట నియోజకవర్గ ఆత్మకూర్(%వా%) మండలంలోని నరసింపేట, రామోజీ తండా , ఆత్మకూర్ రైతులు స్వచ్ఛందంగా ఎడ్ల బండ్లు కట్టుకొని బయలుదేరి డోర్నకల్ నియోజకవర్గ పరిధిలోని దంతాలపల్లి గ్రామం చేరుకోగా ,ఎడ్ల బండ్లతో వచ్చిన రైతులకు స్వాగతం పలికి వారికి అరటిపండ్లు అందించి కేసీఆర్ పాలనలో రైతులకు జరిగిన మేలు గురించి కాసేపు ముచ్చటించి,ఎండ ఎక్కువ ఉన్నందున క్షేమంగా పలు జాగ్రత్తలు పాటిస్తూ సభస్థలి చేరుకోవలని పలు సూచనలు చేసి, జై తెలంగాణ నినాదాలతో వారిలో నూతన ఉత్సహాన్ని నింపిన మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్, కార్యక్రమంలో పాల్గొన్న నరసింహులపేట బి ఆర్ ఎస్ నాయకులు బండ బిక్షం రెడ్డి,మాధ వెంకన్న,గండి సతీష్,లింగయ్య గౌడ్,యాకన్న,ఆత్మకూర్ రైతులు బొల్లా వెంకట్ రెడ్డి,తంగేళ్ల శ్రీనివాస్ రెడ్డి, గధంనరసయ్య,మధుసూదన్రెడ్డి,రాములు,తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# శతాధిక వృద్ధుడు, డా, సీతారామయ్య అంత్యక్రియలు



గోవిందరావుపేట ప్రతినిధి మచ్చ వెంకటేశ్వర్లు ఏప్రిల్ 23 (నిజం చెపుతాం) ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంబీ పసర గ్రామంలో ప్రముఖ వైద్యుడు డా, పిఎంకె గాంధీ తండ్రిగారైన కీ / శే / పోలవరపు సీతారామయ్య , అంత్యక్రియలు,హిందూ స్మశాన వాటికలో బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా జరిగాయి, సీతారామయ్యకి ఇద్దరి కుమారులు ఇద్దరు కుమార్తెలు, ఉన్నారు, సీతారామయ్య మండలంలోని గోవిందరావుపేట, పసర, గ్రామాల్లో ప్రైవేటు వైద్యుడిగా, ఎంతోమంది అనారోగ్యానికి గురైన వారిని, ఆరోగ్య వంతులుగా చేసిన ఘనత, సీతారామయ్యది, పసర గ్రామంలో, 30 సం, లు, , ప్రభుత్వ ఆసుపత్రులకు దీటుగా ప్రైవేటు వైద్యుడిగా , ఎన్నో సేవలు అందించిన సీతారామయ్య,ఈరోజు లేకపోవడం ఎంతో బాధాకరమని అన్నారు పసర, గ్రామస్తులు , గోవిందరావుపేట గ్రామ ప్రజలు, బంధువులు, ఈరోజు అంత్యక్రియల్లో పాల్గొని కంటతడి పెట్టారు, 100 సం, లు పూర్తి చేసుకున్న సీతారామయ్య పార్థివ దేహాన్ని మోస్తానికి, ఒకరికి ఒకరు పోటీపడి, పాడే మోసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు, పెద్ద కుమారుడు, చితికి నిప్పు పెట్టారు, ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట పసర గ్రామస్తులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట బిఆర్ఎస్‌లో నాలుగు స్తంభా లాట

**- అధికారం కోల్పోయిన జిల్లా బిఆర్ఎస్ ముఖ్య నాయకుల గ్రూప్ తగాదాలు తగ్గలేదు.**
**- ముఖ్య విషయం ఏమిటంటే జిల్లా కార్యకర్తల్లో ఐకమత్యం ఉన్న, నలుగురు ముఖ్య నాయకుల్లో సఖ్యత లేకపోవడం పార్టీకి తీవ్ర నష్టం కలుగజేసే పరిస్థితులు ఉన్నాయి.**
**- ఇటీవల పార్టీ రజతోత్సవ సభ గురించి జిల్లా పార్టీ ఆఫీసులో రెండుసార్లు ఈ నలుగురు నాయకులు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.**
**- రెండుసార్లు ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఒకరిపై ఒకరు ని గూఢంగా సెటైర్లు వేసుకున్నారు.**
**- మూడవసారి జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీ రవీందర్రావు బాహటంగా మాజీ మినిస్టర్ పై తీవ్ర ఆరోపణలు చేశారు.**
**- ఈనెల 27 వ తేదీన జరిగే పార్టీ రజతోత్సవ సభకు ఐక్యమత్యం లేని ఈ నలుగురు ఎంతమందిని సభకు తరలిస్తారని అనుమానాస్ప దంగా ఉందని కార్యకర్తలు బాహటంగా అనుకుంటున్నా రు.**
**- ఈ జిల్లాకు పార్టీ రజతోత్సవ సభకు రాష్ట్ర పార్టీ మాజీ మినిస్టర్ ను నియమించడం వలన తనకు ఒక్కసారి కూడా ఫోన్ చేయలేదని, కార్యకర్తల సమీకరణ గురించి కనీసం చర్చించలేదని ప్రస్తుత ఎమ్మెల్సీ తన బాధను పాత్రికేయుల సమావేశంలో వెల్లడించాడు.**
**- ఈ నలుగురు నాయకుల నాలుగు స్తంభాలాటలో పార్టీ ఎంత వరకు నష్టం పోతుందో రాష్ట్ర నాయకత్వం ఆలోచించాలని సీనియర్ కార్యకర్తలు అంటున్నారు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, ఏప్రిల్ 23,( నిజం న్యూస్) ఈనెల 27వ తేదీన ఎలుకతుర్తి లో జరిగే బి ఆర్ ఎస్ పార్టీ రజితోత్సవ సభకు మహబూబాబాద్ జిల్లా నుండి పదివేల మంది కార్యకర్తలను ప్రజలను తరలిస్తామని మొదటిసారి జరిగిన బి ఆర్ ఎస్ జిల్లా పార్టీ సమావేశంలో ఈ నలుగురు నాయకులు గట్టిగా ఆవేశంతో బల్ల గుద్ది మాట్లాడారు. రెండవసారి జరిగిన సమావేశంలో ఈ నాయకులు ఒకరిపై ఒకరు విమర్శనాత్మక సెటైర్లు వేసుకు న్నారు. ఇక మూడవసారి ఎమ్మెల్సీ రవీందర్ పెట్టిన పత్రికా సమావేశంలో బాహటంగానే మాజీ మినిస్టర్ సత్యవతి రాథోడ్ పై విమర్శలపర్వములో ముంచెత్తాడు. పార్టీ రజితోత్సవ సభ విషయంలో మాజీ మినిస్టర్ ఒక్కసారి కూడా తనను ఫోన్లో సంప్రదించలేదని, కార్యకర్తలను ప్రజలను పార్టీ రజితోత్సవ సభకు తరలించే విషయంలో ఈనాటికీ కూడా ఎవరితో కూడా సంప్రదింపులు జరపలేదని, ఇంకా ఘాటైన పదజాలంతో మాజీ మంత్రిని విమర్శించాడు. పార్టీలోని కొందరు సీనియర్ నాయకులు పార్టీ విషయాలను పాత్రికేయుల సమావేశం నిర్వహించి ఆ సమావేశంలో పార్టీ విషయాలను విమర్శించడం సబబు కాదని తనకు చేతనైతే రాష్ట్ర పార్టీ ముందు లికిత పూర్వక ఆరోపణలు చేస్తే బాగుండేదని సీనియర్ నాయకులు అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో ఈ ఐదుగురు అగ్ర నేతలు ఒకటిగా ఉంటారా? అనేది అనుమానాస్పదంగా ఉందనీ కార్యకర్తలు తమ సందేహాన్ని వ్యక్తపరుస్తున్నారు. మహబూబాబాద్ జిల్లాలో బి ఆర్ ఎస్ పార్టీ బలమైన శక్తిగా ఉంది. ఇప్పటికీ కార్యకర్తల మనోభావాలు ఏమాత్రం



సడలకుండా రాబోయే కాలంలో రాజ్యం మాదే అని ధీమాతో ఉన్నారు. కానీ ఇక్కడ చూస్తే ఈ నలుగురు నాయకులు నాలుగు స్తంభాలాట ఆడకుండా పార్టీని ఐకమత్యంగా ముందుకు తీసుకు వెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తారా? అనే విషయం సందేహంగా ఉంది. రాష్ట్ర పార్టీ అధిష్టానం కూడా “నిమ్మకు నీరు ఎత్తినట్లే” ఉందని కొందరు సీనియర్ నాయకులు వాపోతున్నారు. ఇదే పరిస్థితి స్థానిక సంస్థల్లో కూడా కొనసాగితే ఎవరి దారి వారిదే ఐ వ్యవహారాలు నడిపితే మరోసారి కూడా పరిస్థితి “చేయి” దాటి పోయే విధంగా ఉందని బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలో ఉన్నారు. మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే చురుకుగా కార్యకర్తలను తరలించే బాధ్యతను తీసుకొని పార్టీ రజితోత్సవ సభను జయప్రదం చేయాలనిఅనుకుంటున్నాడని కొందరు కార్యకర్తలు “నిజం” ప్రతినిధికి తెలిపారు. ఇక తాను డోర్నకల్ మాజీ ఎమ్మెల్యేను కొరవి మండలంలో ఓటర్ అయినా డోర్నకల్ నియోజకవర్గంలో జరిగే పార్టీ సమావేశాలకు తనని ఎందుకు పిలవడం లేదంటు ఆగ్రహంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మరో మంత్రిపై గుస్సాగా ఉన్నారు. ఈ పార్టీ రజితోత్సవ సభకు ఈ నలుగురు నాయకులు ఎవరి దారి వారిది అయినట్టు ఉంది. బి ఆర్ ఎస్ పార్టీ రజితోత్సవ సభ తదుపరైన అధిష్టానం ఈ నాయకుల మధ్యన ఉన్న విభేదాలను తొలగించి ఐక్యంగా ఉండేలా చేస్తుందేమో వేచి చూద్దాం.

# మానుకోట జిల్లా ప్రధాన న్యాయమూర్తి సెషన్స్ జడ్జిని కలిసిన ఎస్పి...

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23,( నిజం న్యూస్).మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సెషన్స్ జడ్జి , మొహమ్మద్ అబ్దుల్ రఫీ ని బుధవారంమర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ న్యాయమూర్తి కి శుభాకాంక్షలు తెలిపారు . జిల్లాకు సంబంధించి శాఖ పరమైన కొన్ని అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ సరవయ్య, డీసీఆర్బి సీఐ సత్యనారాయణ, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై,



# ఖబర్దార్ పాకిస్తాన్ ఉగ్రవాదులారా..

**- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ హెచ్చరిక**
**- ఉగ్రవాద కుక్కలను కేంద్రం ఏరిపారేస్తుందని స్పష్టీకరణ**



గూడూరు ప్రతినిధి ఏప్రిల్ 23 నిజం చెబుతాం గూడూరు మండలం పత్రికా సమావేశంలో మహబూబాబాద్ బిజెపి ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ మాట్లాడుతూ జమ్ము కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో ఉగ్రవాదులు పంజా విసిరారనీ పర్యాటకులపై జరిగిన కాల్పుల ఘటనలో 26మందికి పైగా దుర్మరణం పాలయ్యారని ఎంతోమంది అమాయక పర్యాటకులు గాయపడ్డారని ఖబర్దార్ ఉగ్రవాదులరా అంటూ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ హెచ్చరించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో మెరెడ్డి సురేందర్.. పేర్కొంటూ.. ఉగ్రవాదుల దుశ్చర్యతో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయనీ పేర్కొన్నారు. పహల్గాంలోని బైసరన్ వ్యాలీ ఎగువ ప్రాంతంలోని ఒక పర్యాటక రిసార్టు వద్ద ఈ దాడి జరిగిందనీ ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాల ద్వారా మాత్రమే చేరుకునే వీలుంటుందన్నారు. ఇలాంటి ప్రాంతంలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. సైనిక తరహా దుస్తుల్లో వచ్చిన దుండగులు ఈ దాడికి తెగించారని పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని పక్కా ప్రణాళికతోనే ఈ దాడికి పాల్పడ్డారని ...సురేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాద కుక్కలను ఏరివేస్తామని దీని వెనుక పాకిస్తాన్ ప్రమేయం ఉందని ఆయన ఘాటుగా విమర్శించారు. భారత్ శాంతిని కాంకాంక్షిస్తుంటే పాకిస్తాన్ మాత్రం ఉగ్రవాదులను ప్రేరేపించి శాంతికి భంగం వాటిల్లెల విచ్చర్ల పాల్పడుతుందని సురేందర్ అన్నారు. ఉగ్రవాదులను పక్క ఎరివేస్తామని కేంద్రం చూస్తూ ఊరుకోదని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నేతృత్వంలో ఉగ్రవాదులకు తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. యావత్ భారతావని ఈ దుశ్చర్యను రాజకీయాలకు అతీతంగా ఖండించాలని భారతమాత సేవలు అందరూ ఏకమై ముక్తకంఠంతో పాకిస్తాన్ దుశ్చర్యలను ఖండించాలని మెరెడ్డి సురేందర్ పిలుపునిచ్చారు..

# ఉన్నత చదువులు చదివి జిల్లాకు మంచి పేరు తేవాలి

**- సేవ భావం చేసినప్పుడే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుంది మంత్రి సీతక్క.**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్23 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఉన్నత చదువులు చదవడం గొప్పకాదని, ఉన్నత చదువులు చదివిన వారు సేవాభావం కలిగి ఉండి సేవ చేసినప్పటికీ వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను ప్రకటించిన సందర్భంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన విద్యార్థినీ, విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు మొదటి స్థానంలో నిలవడం ఆశించదగ్గ విషయమని, ఎంత నేర్చుకున్నాం అనేది ముఖ్యం కాదని నేర్చుకునే విషయాలు అనేకంగా ఉంటాయని అన్నారు. ఎవరైనా సముద్రాన్ని దాటగలరు కానీ జ్ఞానంఎంత నేర్చుకున్న సరిపోదని అన్నారు. పోటీ పరీక్షల్లో నెగ్గడానికి జ్ఞానం పెంపొందించుకోవాలని, ఉన్నత చదువులు చదివిన వారు సేవ భావం లేనప్పుడు వారి చదువుకు గుర్తింపు ఉండదని అభిప్రాయపడ్డారు. ఉన్నత చదువులు చదివిన వారు మారుమూల గ్రామాలలోని ప్రజలకు సేవలు అందించడానికి ముందుకు రావాలని, తాను సైతం భీకరమైన కరోనా సమయంలో ఏజెన్సీ గ్రామాలలో పలు కార్యక్రమాలు నిర్వహించడంతోనే తనకు గుర్తింపు లభించిందని వివరించారు. పిల్లలను పెద్దలను గౌరవించడం నేర్చుకోవడంతో పాటు సమాజ సేవ బాధ్యతలను



నేర్చుకోవాలని, హాయ్ అనే పలకరింపు పదం మన సంస్కారం కాదని, నమస్కారం అని తెలిపారు. ములుగు జిల్లా విద్యార్థులలో పాటు తాను బాధ్యతలు వహిస్తున్న అసిఫాబాద్ జిల్లా విద్యార్థులు రెండవ స్థానంలో ఉండడం తనకు గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి రాష్ట్రంలో దేశంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, ములుగు జిల్లా విద్యార్థిని విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలపడానికి కలెక్టర్, విద్యాశాఖ అధికారులు చొరవ చూపడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేయడంతో పాటు సన్మాన కార్యక్రమాన్ని, పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా అవార్డులు ఇప్పిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు క్రమ శిక్షణతో ఎదుగుతూ సమాజ స్థితిగతులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశం లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి చంద్రకళ, లెక్చరర్లు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ములుగు జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్23 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఈరోజు తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ములుగు జిల్లా సభ్యులు గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టి.ఎస్, ఐఏఎస్ గారిని కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ మరియు పుష్పగుచ్ఛంతో సన్మానించడం జరిగింది. రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేసిన తీర్మానాలను మరియు భవిష్యత్ కార్యాచరణలో భాగంగా దశలవారీగా చేపట్టబోయే కార్యక్రమాలను వివరించడం జరిగింది. తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉద్యోగుల పట్ల ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో జెఎసి చైర్మన్ పోలురాజు, కో కన్వీనర్ వేం యాకూబ్ రెడ్డి, కో చైర్మన్లు జి. ఆదిరెడ్డి, మహమ్మద్ సర్వర్ అహ్మద్, వైస్ చైర్మన్ మక్బూల్ పాషా, డిప్యూటీ కన్వీనర్ మేడి చైతన్య, సెక్రెటరీ ఏ



సునీత, చంద్రశేఖర్, టీ ప్రదీప్, ఎస్ అనిల్ కుమార్, శ్రీవాని, జి.రమాదేవి, దిలీప్ కుమార్, వి ఉదయ్ కుమార్ రెడ్డి మరియు జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవాలి....

**- వీహెచ్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మంచోజు చంద్రమౌళి మహాజన్**

గోవిందరావుపేట ప్రతినిధి మచ్చ వెంకటేశ్వర్లు ఏప్రిల్ 23 (నిజం చెపుతాం) ములుగు జిల్లాబీ గోవిందరావుపేట మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి, గ్రామ కార్యదర్శి గుగ్గిళ్ళ ప్రశాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామ కమిటీ సమావేశం కు ముఖ్యఅతిథిగా విహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మంచోజు చంద్రమౌళమహాజన్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర%శీ% లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు 8000 రూపాయల పెన్షన్ ఇస్తాం. ఇతరత్రా సంక్షేమ పథకాలన్నీ కచ్చితంగా అమలు చేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా అధ్యక్షులు బానోతు భద్రయ్య నాయక్ ఆధ్యక్షతలో వికలాంగుల హక్కుల చైతన్య సభలు నిర్వహిస్తున్నామని అందులో పెన్షన్ హెచ్చింపు డిమాండ్ లను సాధించుకోవడం కోసం ఇతరత్రా సంక్షేమ పథకాలను అమలు



చేయించుకోవడం కోసం జరిగే పోరాటంలో ప్రతి వికలాంగులు ఉద్యమంలో భాగస్వాములై కార్యక్రమాలను జయప్రదం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు బానోత్ భద్రయ్య నాయక్, జిల్లా కార్యదర్శి సామ అప్పిరెడ్డి, ఎమ్మార్పీఎస్ గోవిందరావుపేట మండల అధ్యక్షులు ఎనగందుల మొగిలి ఇరుస వడ్ల రజిత, నర్రా శివప్రసాద్ సింగారపు కుష్ణంరాజు కందుల ప్రేమలతారెడ్డి, నరాల సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర..**
**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

జయశంకర్ భూపాలపల్లి,గణపురం (నిజం చెపుతాం) ఏప్రిల్ 23: రైతులెవరూ దళారులను నమ్మి మోసపోవద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రైతులకు సూచించారు. బుధవారం సాయంత్రం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండల కేంద్రంతో పాటు రవినగర్(జంగుపల్లి), గొల్లపల్లి గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. అదేవిధంగా, గత ప్రభుత్వంలో దళితులకు మూడెకరాల భూమి, దళితుడిని సీఎం చేస్తానని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని, ఇలాంటి అనేక హామీలను ఇచ్చి పదేళ్లు ప్రజలను మోసం చేసిందని ఎద్దేవా చేశారు. ఇంతకీ ఇరవై ఐదేళ్ల ఉత్సవాలు టీఆర్ఎస్ పార్టీకా? తెలంగాణ పదాన్ని తీసేసిన బీఆర్ఎస్ పార్టీకా? అని ఎమ్మెల్యే సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

## ఎస్ ఎస్ సి మార్కుల మెమో మరియు చార్ట్ మెమో పోయినవి

గరిడేపల్లి ఏప్రిల్ 23 (నిజం చెపుతాం)బస్సులో ప్రయాణిస్తుండగా పదవ తరగతి విద్యార్థి మెమొ తప్పిపోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు బుధవారం రోజు అందించిన వివరాలు గరిడేపల్లి మండలం గానుగ బండ గ్రామానికి చెందిన మన్నెం నిఖిల్ రెడ్డి, తండ్రి భూపాల్ రెడ్డి. అనే విద్యార్థి ఏప్రిల్ 21 వ తారీఖున గరిడేపల్లి నుండి మిర్యాలగూడ ఆర్టీసీ బస్సులో వెళు తుండగా ఎస్ ఎస్ సి మెమో మరియు చార్ట్ మెమో పోయినది. దయచేసి ఎవరికైనా దొరికిన యెడల సెల్ నెంబర్ 86395 50305. కి ఫోన్ చేయగలరని కోరినాడు. సమాచారం ఇచ్చిన వారికి పారితోష్కం ఉంటుందని తెలిపినారు.

## మే 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొనాలి

హుజూర్ నగర్ ఏప్రిల్ 23 నిజం చెపుతాం న్యూస్ యరగాని నాగన్న ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిజెపి,ఆర్ఎస్ఎస్ మోడీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వర్గ, రైతాంగ వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా మే 20న జరిగే సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న అన్నారు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఐఎన్టీయూసీ జిల్లా కార్యాలయంలో కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ( ఐ ఎన్ టి యు సి, ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్ టి యు, టి యు సి ఐ ) సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న,ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు హుస్సేన్ లు పాల్గొని మాట్లాడుతూ గత 10 ఏళ్లలో మోడీ సర్కార్ కార్పొరేట్, పెట్టుబడిదారులకు



అనుకూలంగా ఉంటూ వారికి ప్రయోజనాల చేకూర్చే విధానాలను రూపకల్పన చేస్తున్నారని విమర్శించారు.ా

## ఏజెన్సీ నుండి విద్య ఆణిముత్యాలను అందిస్తున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు

**- ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క......!**
**- లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులను అభినందించిన ఉపముఖ్యమంత్రి**

భద్రాచలం ఏప్రిల్ 23 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ రాష్ట్రంలోనే చిట్టా చివరి నియోజకవర్గం ఏజెన్సీ కేంద్రం అయినా భద్రాచలం పట్టణంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలను ఏర్పాటు చేసి మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక పద్ధతులలో విద్యను అందిస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకే కాక తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తూ ఏజెన్సీ ప్రాంతం నుండి విద్య ఆణిముత్యాలను అందిస్తున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు రాష్ట్రానికే గర్వకరమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇటీవల ఎన్ టి ఏ ప్రకటించిన మెయిన్స్ ఫలితాలలో ఓపెన్ కేటగిరి ఆల్ ఇండియా స్థాయిలో ఉత్తమ ర్యాంకులను సాధించడంతోపాటు ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన సీనియర్ జూనియర్ ఇంటర్ ఫలితాలలో అద్భుత విజయాలను కైవసం చేసుకున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థినీ విద్యార్థులను బట్టి విక్రమార్క తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ ఫలితాలలో 993/1000 ఇద్దరు విద్యార్థులు సాధించి రాష్ట్రంలోని సంచలనాన్ని సృష్టించడంతో పాటు 990/1000 కి పైగా ఐదుగురు విద్యార్థులు మార్కులు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అగ్రస్థానంలో నిలిచారని జూనియర్ ఇంటర్లో సైతం ఎంపీసీ విభాగంలో468/470 తోపాటు బైపీసీ విభాగాలలో 438/440 మార్కులు సాధించి రాష్ట్ర మొదటి ర్యాంకులను కైవసం చేసుకోవడంతో పాటు పదిమందికి పైగా 460/470 పై మార్కులు సాధించి చరిత్రను తిరగ రాశారని అభినందించారు. విద్యను వ్యాపార ధోరణిలో చూడకుండా ఏజెన్సీ కేంద్రంలో సాధారణ ఫీజులతో కార్పొరేట్



విద్యను అందిస్తూ లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు రాష్ట్రంలోనే ఉత్తమ ర్యాంకులను కేవలం చేసుకుంటున్నాయని కొని ఆడారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధను చూపిస్తూ ఒక ప్రణాళికతో విద్యాబోధన చేస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే భద్రాచలం విద్యార్థులను అగ్రస్థానంలో నిలిపిన సంస్థల యాజమాన్యాన్ని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ ప్రాంతంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని ప్రభుత్వం తలపెట్టిన ఈ మహాత్రకత్తవ్యానికి ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు సహకరించాలని కోరారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు భట్టి చేతుల మీదుగా జ్ఞాపికలను అందించగా ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్లు మాగంటి శ్రీనివాస వరప్రసాద్ మాగంటి రమేష్ బాబు మాగంటి సిరి లక్ష్మి గణితం అధ్యాపకులు ఎండి బషీర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలి...

**- పారదర్శకంగా రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులు ఎంపిక జరగాలి......**
**- సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

భద్రాచలం ఏప్రిల్ 23 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అర్హత ఉండి ఇల్లు నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్నా లబ్ధిదారులకు వెంటనే పంచాయితీ హౌసింగ్ అధికారులు ముగ్గు పోసి ఇండ్ల నిర్మాణ ప్రక్రియను ప్రారంభించాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం స్థానిక చందర్రావు భవనంలో జరిగిన సిపిఐఎం పట్టణ కమిటీ సమావేశానికి మచ్చ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో అట్టహాసంగా స్వయాన ముఖ్యమంత్రి ప్రారంభించినప్పటికీ నేటికీ ఒక ఇంటి నిర్మాణం కూడా ప్రారంభం కాకపోవటం సిగ్గుచేటని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలపై పేరుతో పంచాయితీ అధికారులు ఇప్పటికీ నాలుగైదు సార్లు ఫోటోలు తీసుకొని వెళ్లారు తప్ప ఇండ్లు ఎవరికి వచ్చాయో ఎంతమందికి వచ్చాయో అధికారిక లిస్టులు ఇంతవరకు బయట పెట్టలేదని దీనివల్ల లబ్ధిదారులు ఇల్లు వచ్చిందో లేదో తెలియక గందరగోళ పరిస్థితులలో ఉంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా పంచాయితీ హౌసింగ్ మండల పరిషత్ అధికారులు సమన్వయంతో నిజమైన లబ్ధిదారుల వివరాలను బహిర్గతం చేయడంతో పాటు ఖాళీ స్థలం నుండి ఇల్లు నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్నా ప్రతి పేదవాడిని ఇందిర మిల్లు మంజూరు చేసి నిర్మాణానికి కావలసిన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. అదేవిధంగా యువవికాసం కోసం ఎంతోమంది యువతీ యువకులు దరఖాస్తు చేసుకున్నారని రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులు ఎంపికలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన యువకులకు రుణాలు మంజూరు చేయాలని మచ్చ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వాటి నుండి ఏ ఒక్క పథకం కూడా సంపూర్ణంగా లబ్ధిదారులకు చేరడం లేదని పేరుకే పత్రికలలో పథకాలు కనిపిస్తున్న



ఈ తప్ప అర్హులైన పేదలకు చేరడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. భద్రాచలం పట్టణ వ్యాప్తంగా నెలకొన్న సమస్యలపై పార్టీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి స్థానిక సమస్యల సర్వేను నిర్వహిస్తున్నారని సర్వేలో వచ్చిన సమస్యలపై అదేవిధంగా సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందాలని డిమాండ్ చేస్తూ మే 5వ తారీఖున ఆర్డీవో కార్యాలయంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని మచ్చ స్పష్టం చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మచారి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారెల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి నకిరేకంటి నాగరాజు పుస్తెల జ్యోతి కొరడా శ్రీనివాస్ ధనకొండ రాఘవయ్య జీవనజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## “అంబేద్కర్ ఆశయాల బాటలో బీజేపీ%-%తాండ్ర వినోద్ రావు”

భద్రాచలం ఏప్రిల్ 23 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచల పట్టణంలోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి,పిలుపు మేరకు,జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన, జిల్లా జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ చింతల చెరువు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు, గిరిజన మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బిక్కులాల్ నాయక్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ,డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ ఖండించిందని, వారి జీవితం మొత్తం అవమానాల మధ్య కొనసాగిందని అన్నారు. అంబేద్కర్ ప్రతిపాదించిన హిందూ కోడ్ బిల్లుకు మద్దతు ఇవ్వకపోవడం, ఆయనను పార్లమెంటుకు రాకుండా అడ్డుకోవడం, మరణానంతరం మర్యాదలు చేయకపోవడం వంటి అనేక ఉదాహరణలు వెల్లడించారు.ఇక కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అంబేద్కర్ సిద్ధాంతాలను గౌరవిస్తూ పలు పథకాలు అమలు చేస్తోందని వివరించారు.రాజ్యాంగ దినోత్సవంగా నవంబర్ 26ను ప్రకటించడం, పంచ తీర్థాల అభివృద్ధి, భీమ్ యాప్ ప్రారంభించడం వంటి కార్యక్రమాల ద్వారా అంబేద్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు.కేంద్ర మంత్రివర్గంలో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ మంత్రులకు ప్రాధాన్యత ఇవ్వడం, న్యాయమూర్తుల నియామకాల్లో సమానత పాటించడం, 33% మహిళల రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం వంటి చర్యలు బీజేపీ కట్టుబాటును చాటుతున్నాయని అన్నారు.జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడిపై విచారం వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఘటనలు మళ్లీ



జరగకుండా ఉండేందుకు ప్రజలంతా ఏకతాటిపై ఉండాలని కోరారు. ప్రధానమంత్రి మోదీ ఉగ్రవాద నిర్మూలనకు దృడసంకల్పంతో ముందడుగు వేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, కో కన్వీనర్ బాలరాజు, మెట్ట వెంకటేష్, భద్రాచలం మండల అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా నాయకులు నాగబాబు, రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలి....

**- మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు**

భద్రాచలం ఏప్రిల్ 23 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పట్టణంలోని నాలుగో వార్డ్ పరిధిలోని డాక్టర్ చంద్ర ప్రసాద్ వీధి ఇందిరా మార్కెట్ ఆర్యవైశ్య సత్రం వీధి లో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని నాలుగో వార్డ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఏఈ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ నాలుగో వార్డ్ మెంబర్ సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు మాట్లాడుతూ రోజురోజుకీ ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో నాలుగో వార్డ్ పరిధిలోని కొన్ని ఏరియాలలో విద్యుత్ అప్ అండ్ డౌన్ అవుతూ లో వోల్టే సమస్యతో ఏసీలు కూలర్లు కూడా తిరిగే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వార్డు పరిధిలో అనేకచోట్ల ఈ సమస్య ఉన్నప్పటికీ విద్యుత్ అధికారులు చొరవ చూపి ట్రాన్స్ఫర్లు ఏర్పాటు చేయడంతో చాలావరకు సమస్య పరిష్కారం అయిందని ఇదే సందర్భంలో వార్డు పరిధిలో ఇందిరా మార్కెట్ డాక్టర్ చంద్ర ప్రసాద్, వీధి ఆర్యవైశ్య సత్రం పరిసర ప్రాంతాలలో సమస్య ఇంకా తీవ్రమవుతుందని ఈ ప్రాంతంలో




కూడా ట్రాన్స్ఫారాలు ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ వీలైనంత త్వరగా లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్ డి ఫిరోజ్ వై ఉపేంద్ర బి చైతన్య ఎం వెంకటేశ్వర్లు నజీర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన మేడే ఉత్సవాలు జరపాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

భద్రాద్రికొత్తగూడెం (నిజంచెపుతాం): ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే ఉత్సవాలను గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. లక్ష్మీదేవిపల్లి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన చుంచుపల్లి సిపిఐ కార్యాలయం రజబ్ అలీ భవన్లో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ కార్మికులు, పేద ప్రజల పక్షాన నిల్చున్నది ఎర్రజెండానేనని, వారికి అనేక హక్కులు, సౌకర్యాలు సాదించి పెట్టింది ఎర్రజెండానేనని అన్నారు. కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక ఏఐటీయూసీ, సిపిఐ పోరాటం ఉందని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ చట్టం సాధించి పెట్టింది కమ్యూనిస్టులేనని అన్నారు. ఎమ్మెల్యేగా కూనంనేని సాంబశివరావు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని, మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేశామని, భవిషత్తులో మరింత అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాలని, హక్కులను కాలరాసే చర్యలకు పాల్పడుతోందని దీని గ్రామీణ కార్మికులు,




ప్రజలు వ్యతిరేకించి కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న పోరాటాల్లో కలసిరావాలని పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా అన్ని గ్రామాల్లో, కార్మిక క్షేత్రాల్లో జెండావిష్కరణలు జరపాలని, సదస్సులు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి చికాగో అమరవీరుల స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దీటి లక్ష్మీపతి, వాసిరెడ్డి మురళి, గెద్దాడు నగేష్, కంటెం శ్రీనివాసరావు, మాడే రాంప్రసాద్, కంటెం సత్యనారాయణ, దారా శ్రీనివాస్, కోడి లింగయ్య, మాధవరావు, రమణయ్య, లక్ష్మయ్య, రాధాకృష్ణ, దేవరగట్ల రాంబాబు, సాగర్, సత్తిబాబు, రాజు, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## 18వ సారి ఓ పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేసిన చేతన మీ సేవ నిర్వాహకులు భూక్య రంజిత్ నాయక్

**- మరో మరో మానవత్వాన్ని చాటుకున్న భూక్య రంజిత్ నాయక్**

భద్రాచలం ఏప్రిల్ 23 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచల పట్టణంలోని పాత ఎల్ఐసి ఆఫీస్ రోడ్ లో గల ఉదయ హాస్పిటల్ లో అశ్వాపురం మండలం రామచంద్రపురం సిపిఎం పార్టీ గ్రామ శాఖ సభ్యులు రైతు సంఘం నాయకులు కామ్రేడ్ బద్దం సెంబిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. రక్త పరిమళం తక్కువగా ఉండటంతో వైద్యులు ఎమర్జెన్సీగా రక్తం ఎక్కించాలని సూచించారు.రక్తం దొరకక ఇబ్బంది పడుతున్న పరిస్థితి చేతన మీసేవ నిర్వాహకులు భూక్య రంజిత్ నాయక్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు ఓ పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేయించి అనారోగ్యంతో బాధపడుతున్న సెంబిరెడ్డిని ఆదుకున్నారు.



ఈ సందర్భంగా రక్తదాతకు ట్రస్ట్ నిర్వహకులు బంధువులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాల్వంచ ఆసుపత్రిలో మొదలైన నూతన వైద్య సదుపాయాలు

భద్రాద్రి కొత్తగూడెం (నిజం చెపుతా%శీ%):పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా మంజూరైన అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. కొత్తగా చెవి ముక్కు గొంతు దంత కంటి ఎముకలు కీళ్ళ విభాగాలలో ఓపిడి సర్జరీకి సంబంధించిన పరికరాలు ఇటీవలే స్థానిక ఎంఎల్ఏ చేతుల మీదుగా ప్రారంభించబడి అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారా



మోకాళ్ళ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స కానీ మరే ఇతర విరిగిన ఎముకలు కీళ్ళ కు సంబంధించిన శస్త్రచికిత్స చేయబడును. అలాగే కంటికి సంబంధించిన పూర్తి స్థాయి ఓపీ చూడబడును అన్ని రకాల వైద్య పరీక్షలు చెవి ముక్కు గొంతు సంబంధించిన ఓపీ గొంతు ముక్కు సంబంధించిన ఆపరేషన్లు దంత విభాగానికి సంబంధించిన అన్ని రకాల ఆపరేషన్లు అందుబాటులోకి వచ్చాయని ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఈనెల 25,26, 27 న ఖమ్మం లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు

## -ఎస్ ఎఫ్ ఐ మాజీ నాయకులకు ఆహ్వానం- సిద్దెల రవి

భద్రాద్రి కొత్తగూడెం (నిజంచెపుతాం): ఈ నెల 25,26, 27 న ఖమ్మం లో జరగబోయే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలకు ఆ సంఘం మాజీ నాయకులకు ప్రత్యేక ఆహ్వానం అందిందని ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు, అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, ప్రముఖ విద్యావేత్త, సిద్దెల రవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రెండో రోజు 26 న భక్త రామదాస కళాక్షేత్రంలో ఉదయం 10 గంటల నుంచి పూర్వ నాయకులతో సభ ఉంటుందన్నారు. గతంలో ఎస్ఎఫ్ఐ లో పనిచేసిన ప్రతి నాయకుడు ఆ సభలో పాల్గొని, గత ఉద్యమ పంథా అనుభవాన్ని, ప్రస్తుత నాయకత్వానికి తెలపాలని కోరారు. నేడు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాబోయే సవాళ్ళను ఎదుర్కొనే బలమైన విద్యార్థి ఉద్యమ నిర్మాణ రూపకల్పనకు తోడ్పాటు అందించాలనే ఉద్దేశ్యంతో ఆ సంఘం మాజీ నాయకులతో ఈ ప్రత్యేక సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మాజీ కార్యదర్శి ఆర్ అరుణ్ కుమార్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు బి వెంకట్, ఏం సాయిబాబా, రాష్ట్ర మాజీ నాయకులు సింగరేణి రిటైర్డ్ డైరెక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొంటారని సిద్దెల రవి తెలిపారు

# మరింత ముందుకు సాగాలి...

### - ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించిన రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు



తలమడుగు ఏప్రిల్ 23(నిజం చెపుతాం ): ప్రతి విద్యార్థికీ ప్రోత్సాహం అనేది ఎంతో బలాన్ని ఇస్తుందని అలాగే మరిన్ని విజయాలు సాదించాలనే లక్ష్యాన్ని నిర్దేశిస్తుందని రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు అన్నారు. ఇటీవల వెలువడిన ఇంటర్ పలితాల్లో గుడిహత్నూర్ మండల కేంద్రంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాలకు చెందిన ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బుధవారం అభినందనలు తెలిపారు. శాలువాతో సన్మానించి సావిత్రి బాయి పూలే ఫొటో బహుకరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ప్రయివేటు కళాశాలకు దీటుగా మెరుగైన ఫలితాలు సాధించడం సంతోషకరమని పట్టుదలతో చదివితే విజయం సొంతం అవుతుందని విద్యార్థులు ఉన్నంతంగా ఎదిగేందుకు తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలని అయన అన్నారు. భవిష్యత్ లో ఉన్నత విద్యను అభ్యసించి గొప్ప ప్రయోజకులు అవ్వాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సొసైటీ సభ్యులు అతీష్ కుమార్ చట్ల సంతోష్ ఉపాధ్యాయులు రమేష్ విద్య సాగర్ జయ కుమారి ఇందిరా సుప్రజ తదితరులు ఉన్నారు.

# -సర్వే నెంబర్ 117 గల ప్రభుత్వ భూమికి రక్షణ కల్పించాలి..





**-హెచ్చరిక బోర్డులను తొలగించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి.**

**-ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని.. వారిని తొలగించాలి..**

**-వారిపై చట్ట పర చర్యలు చెపట్టాలి...**

**-బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు... కొండా కౌశిక్ డిమాండ్.**

**-జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేత...**

చర్ల ఏప్రిల్ 23 (నిజంచెపుతాం) సర్వేనెంబర్ 117 గల ప్రభుత్వ భూమికి రక్షణ కల్పించాలని హెచ్చరిక బోర్డులను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని అక్కడినుండి వారిని తొలగించాలని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు కొండా కౌశిక్ మంగళవారం . మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ భవన్లో ఏర్పాటుచేసిన భూభారతి చట్టం 20 25 అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా వచ్చిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ వి జితేష్ పాటిల్ కు వినతి పత్రాన్ని అందజేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతుతూ చర్ల మండల కేంద్రంలోని సాయిబాబా గుడి సమీపంలో గల సర్వేనెంబర్ 117 లో గల ప్రభుత్వ భూమిని ఇటీవల కాలంలో కొందరు దుర్మార్గులు చట్టానికి వ్యతిరేకంగా ఆక్రమించడం జరిగిందని అట్టి విషయాన్ని తెలుకున్న మండల తాసిల్దార్ అట్టి భూమిని సర్వే జరిపి ప్రభుత్వ భూమిగా గుర్తించి ఆ స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తే ఆ బోర్డును ఆక్రమణదారులు దొంగతనంగా తొలగించినారని తెలిపారు విషయాన్ని మండల తాహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లి అనేకసార్లు వినవిపత్రాలు ఇచ్చినప్పటికీ చర్యలు శూన్యమని అన్నారు హెచ్చరిక బోర్డును తొలగించిన దుర్మార్గుల పై వెంటనే రెవిన్యూ అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టకపోవడం కారణంగానే దౌర్జన్యంగా అక్కడ నివాసం ఉంటున్నారని ఆయన కలెక్టర్ కు తెలియజేశారు. రెవిన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరి మానుకోవాలని అధికారులు స్వాధీనపరచుకున్న ఇండ్లలో అక్రమ దారులు నివాసం ఉండడం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వానికి పూర్తి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును తొలగించి దౌర్జన్యంగా అక్కడే నివసిస్తున్న దుర్మార్గులపై చట్ట పరమైన చర్యల్ని తక్షణమే చేపట్టి వారిని అక్కడనుండి ఖాళీ చేసి ప్రభుత్వ భూములను కాపాడాల కోరారు.. స్పందించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రభుత్వ భూమిలో రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును తొలిగించిన వారిపై రెవిన్యూ అధికారులు స్వాధీన పర్చుకున్న ఇండ్లలో నివాసం ఉంటున్న దుర్మార్గుల పై చట్టపర చర్యలు చేపడతామని అన్నారు

# చదువుల తల్లి నిలిచినటువంటి ముధోల్ ను తాలూక గా ప్రకటించాలి

### - బీసీ సంఘం నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముధోల్ తాలూకా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 23(నిజం చెపుతాం)ముధోల్ తాలూకాలో చదువుల తల్లి నిలిచినటువంటి తాలూకా ముధోల్ ను మున్సిపాలిటీగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్ర ప్రభుత్వాలపై ముధోల్ తాలూకా ప్రజల ఆశలు,,,, ముధోల్ ను మున్సిపాలిటీగా ప్రకటించాలి జాతీయ బీసీ సంఘం నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే గురు ప్రసాద్ యాదవ్ కోరారు,,,,,, 18 వేలకు పైగా జనాభా ఉన్న ముధోలను మున్సిపాలిటీగా ప్రకటించాలని కోరుతున్నాం, కుటుంబాలు 6000 వార్డులో 16 ప్రైవేట్ ఆస్పత్రులు 13 జూనియర్ కళాశాలలో రెండు ప్రైవేటు కళాశాలలో రెండు ప్రభుత్వ పాఠశాలలో రెండు పెట్రోల్ బంకులు 4 పంచాయతీ సిబ్బంది 42 మంది పంచాయతీ ట్రాక్టర్లు రెండు పంచాయతీ ఆటో ఒకటి పన్నుల ద్వారా పంచాయతీ ఆదాయము 16 లక్షలు కావున చుట్టుపక్క గ్రామ ప్రజలు ముధోల్ తాలూకా ప్రజలు మండల ప్రజలు ముధోల్ను మున్సిపాలిటీగా పర్యటించాలని ప్రజలు కోరుతున్నారు ప్రజాప్రతినిధులు మేధావులు తాలూకా అయినటువంటి ముధోల్ను మున్సిపాలిటీగా ప్రకటించాలని జాతీయ బీసీ సంఘం నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి విలేకరుల సమావేశం తెలియజేశారు లేనియెడల ముధోల్ తో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు అందరం కలిసి పెద్ద మొత్తంలో ఆందోళన చేపడతామని జాతీయ బీసీ సంఘం నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి విలేకరుల సమావేశంలో తెలియజేశారు

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం





**-భద్రాచలం ఎమ్మెల్యే, తెల్లం వెంకట్రావు**

చర్ల,ఏప్రిల్ 23(నిజం చెపుతాం)భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించబోతుందని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ పేర్కొన్నారు.బుధవారం చర్లలో జరిగిన భూ భారతి అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు.భద్రాచలం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు మేలు జరుగుతుందని ఉద్ఘాటించారు.ధరణి ధనికుల కోసం ప్రవేశపెడితే భూ భారతి పేదల కోసం వచ్చిందన్నారు.ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలకు పరిష్కారం లభించబోతుందన్నారు.30 రోజుల్లో ప్రతి భూ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.గ్రామాల్లో మళ్ళీ రెవిన్యూ వ్యవస్థ రాబోతుండడంతో ఇక ప్రతి భూమి లెక్క పక్కగా ఉంటుందన్నారు.కెసిఆర్ ప్రభుత్వంలో ధరణి వెబ్ సైట్ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉందని అందుకే అనేక సమస్యలు ఏర్పడ్డాయని గుర్తు చేశారు.ఇప్పుడు అలాంటివేమీ ఉండబోవని అన్నారు. పటిష్టమైన న్యాయ సలహాలు సైతం భూ భారతిలో అందుబాటులో ఉంటాయన్నారు.రెండు అంచెలుగా అప్పీల్ చేసుసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు.భూ భారతిని చట్టాన్ని ఎలా అమలు చేస్తారో సులభమైన పద్దతిలో జిల్లా కలెక్టర్ రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్,తహశీల్దార్ శ్రీనివాస్,ఏడిఏ సుధాకర్, చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీను, సొసైటీ అధ్యక్షులు పరుచూరి రవికుమార్,మందపాటి అచ్యుత శ్రీనివాస రాజు,ఏఓ లావణ్య తదితరులు పాల్గొన్నారు....

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రామారావు పటేల్



ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో 23 (నిజం చెప్పుతాం) లోకేశ్వరం మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో మన్మద్, లోకేశ్వరం, ధర్మోరా, వట్టోలి, నరసింహ నగర్ తండా, పుస్పూర్, గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి, అమ్మి మోసపోవద్దని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుంది అన్నారు. వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకానికి రూ.2320, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2300 మద్దతు ధర లభిస్తుందన్నారు. రైతులు పండించిన తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు.

# శ్రీ రాధా కృష్ణ దేవాలయం నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరైన మాజీ దేవాదాయ శాఖ మంత్రి ఐకె రెడ్డి



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 23 (నిజం చెప్పుతాం)నిర్మల్ టౌన్, భాగ్యనగర్ లో శ్రీ రాధా కృష్ణ ఆలయం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి బుధవారం రోజు మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారు హాజరయ్యారు. వేద పండితులు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ ఆలయ నిర్మాణానికి 50 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. నిర్మల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ఆలయాలను దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అనంతరం ఐకె రెడ్డిని శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జి. ఈశ్వర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్,పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి మాజీ జడ్పీటీసీ, రమణ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్,పాకాల రాంచేందర్, శ్రీకాంత్ యాదవ్ మాజీ ఏఎంసి వైస్ చైర్మన్, వినయ్, రవి, సత్యనారాయణ, టెంపుల్ మెంబెర్స్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గురుభక్తిని చాటిన గొప్ప శిష్యుడు ఏకలవ్యుడని -ముధోల్ ఎమ్మెల్యే



లోకేశ్వర్,ఏప్రిల్ 23 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండల కేంద్రంలోని ఏకలవ్యుని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకాగ్రతలో ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకుని విద్యానభ్యసించి దేశ ప్రగతికి ఆదివాసీలు, ఎస్టీలంతా ముందుండాలని తెలిపారు. ఏకలవ్యుడు మహాభారతంలో గురుభక్తిని చాటే ఒక గొప్ప ఔన్నత్యం ఉన్న వ్యక్తి అని కొనియాడారు.ద్రోణాచార్యుని గురుకులంలో విలువిద్యను అభ్యసించాలని కోరికను కలిగి ఉండేవాడని, ద్రోణుడు తిరస్కరించడంతో బంకమట్టితో అతని విగ్రహాన్ని ప్రతిష్ఠించుకుని స్వాధ్యయనం ప్రారంభించారని అన్నారు. ఎంతో దీక్షతో విలువిద్యను అభ్యసించిన ఏకలవ్యుడు ద్రోణుడి ప్రియశిష్యుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య సంఘం అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ రాధాకృష్ణ దేవాలయంలో పూజలను నిర్వహించిన డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 23 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్ లో గల శ్రీ రాధాకృష్ణ దేవాలయంలో రాధా మురళీకృష్ణ నూతన విగ్రహాల పునః ప్రతిష్ట కార్యక్రమాన్ని బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో రాధాకృష్ణులను దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదానం చేపట్టారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు హాజరయ్యారు. ప్రత్యేక పూజలు జరిపారు. స్వాముల ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి ,మాజీ మునిసిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ ,పట్టణ అధ్యక్షులు నండెడపు చిన్ను, కొట్టే శేఖర్ ,అడపా శ్రీకాంత్ ,తన్నీరు చైతన్య , తదితరులు ఉన్నారు.

# భూభారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలు దూరం:

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ కలెక్టరేట్ ఏప్రిల్ 23 ( నిజం చెబుదాం ప్రతినిధి ) బుధవారం తానూర్, భైంసా మండలం వనల్పాడు కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. ప్రజల భూ సమస్యలు తీర్చాలన్న ఉద్దేశ్యంతో భూభారతి (నూతన ఆర్వోఆర్) చట్టం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందని తెలిపారు. ఎంతోమంది రెవెన్యూ ఉద్యోగులు, భూ చట్టాల నిపుణులు, రిటైర్డ్ ఉద్యోగులు, న్యాయ నిపుణులను ఎన్నోసార్లు సంప్రదించిన తర్వాత భూభారతి చట్టానికి సమగ్ర రూపాన్ని తీసుకువచ్చారన్నారు. ఈ చట్టం ద్వారా గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. భూసమస్యల సత్వర పరిష్కారానికి ఈ గ్రామ స్థాయి అధికారులు కృషి చేస్తారని అన్నారు. భూభారతి చట్టం ప్రకారం భూ వివాదాల పరిష్కారం కోసం ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిల్లోనూ అప్పీల్స్ చేసుకుని అవకాశం ప్రభుత్వం కల్పించింది అని తెలిపారు. భూ సమస్యలపై అనుభవజ్ఞుల ఉచిత న్యాయ సలహాలు కూడా లభిస్తాయన్నారు. పట్టా మార్పిడి ప్రక్రియ సులభతరం అవుతుందన్నారు. భూభారతి చట్టం ప్రకారం గతంలో ఉన్న సాదాబైనామా ప్రక్రియను తిరిగి తీసుకువచ్చారని తెలిపారు. ఈ నూతన చట్టం ప్రకారం భూకమతాలకు భూదార్ కార్డులు మంజూరు చేయబడతాయన్నారు. భూములు ప్రజలకు ఎటువంటి భూ సమస్యలు ఉన్న దరఖాస్తులు చేసుకొని భూభారతి చట్టం ప్రకారం సమస్యలను తీర్చుకోవాలన్నారు. ఈ భూభారతి అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ లింగమూర్తి, ఇంచార్జి ఎంపీడీవో నసీరుద్దీన్, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, పి ఏ సి ఎస్ చైర్మెన్ నారాయణరావు పటేల్, ప్రజలు, రైతులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లంగర్ హౌస్ లో నేడే ఎగ్జిబిషన్ ప్రారంభం...

గండిపేట్, ఏప్రిల్ 23 (నిజం చెపుతాం): కార్వాన్ నియోజకవర్గంలో గురువారం అతిపెద్ద ఎగ్జిబిషన్ను ప్రారంభించనున్నారు. ఇన్ఫాంట్ హ్యాండ్లూమ్ హ్యాండీక్రాఫ్ట్ ఎగ్జిబిషన్ పేరుతో 60 రోజులపాటు ఈ ఎగ్జిబిషన్ నిర్వహించినట్లు నిర్వాహకులు రాబ్బన్ తెలిపారు. గురువారం ఈ ఎగ్జిబిషన్ ను కార్వాన్ ఎమ్మెల్యే మమ్మద్ కౌసర్ మొయినుద్దీన్ ప్రారంభిస్తారని, ఈసారి ఎగ్జిబిషన్ ను లండన్ సిటీ ఇన్ హైదరాబాద్ థిమ్ తో నిర్వహిస్తున్నామని,



ఇది ప్రజలను పెద్ద ఎత్తున ఆకర్షించగలదని నిర్వాహకులు తెలిపారు. లండన్ సిటీ బ్రిడ్జి ఎక్కి, అది దిగి బకింగ్ హామ్ ప్యాలెస్ లోకి వెళ్లి ఫారిన్ సిటీని చూసి ఎగ్జిబిషన్లోకి ప్రవేశించాల్సి ఉంటుందని, హైదరాబాద్ నగరంలోనే ఇది ఎంతో ప్రత్యేకత కల ఎగ్జిబిషన్ అని ఆయన అన్నారు. హైదరాబాద్ నగరంలో గతంలో ఎవరు ఇలాంటి ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేయలేదని నగరంలోని అన్ని ప్రాంతాల ప్రజలు ఈ ఎగ్జిబిషన్ను సందర్శించాల్సిందిగా ఆయన కోరుతున్నారు.

# ఖబర్దార్ పాకిస్తాన్ ఉగ్రవాదులారా..

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి హెచ్చరిక

షాద్ నగర్ ఏప్రిల్ 23 (నిజం చెపుతాం )బీజమ్ము కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో ఉగ్రవాదులు పంజా విసిరారనీ పర్యాటకులపై జరిగిన కాల్పుల ఘటనలో 26మందికి పైగా దుర్మరణం పాలయ్యారని ఎంతోమంది అమాయక పర్యాటకులు గాయపడ్డారని ఖబర్దార్ ఉగ్రవాదులరా అంటూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పేర్కొంటూ.. ఉగ్రవాదుల దుశ్చర్యతో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయనీ పేర్కొన్నారు. పహల్గాంలోని బైసరన్ వ్యాలీ ఎగువ ప్రాంతంలోని ఒక పర్యాటక రిసార్టు వద్ద ఈ దాడి జరిగిందనీ ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాల ద్వారా మాత్రమే చేరుకునే వీలుంటుందన్నారు. ఇలాంటి ప్రాంతంలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. సైనిక తరహా దుస్తుల్లో వచ్చిన దుండగులు ఈ దాడికి తెగించారని పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని పక్కా ప్రణాళికతోనే ఈ దాడికి పాల్పడ్డారని శ్రీ వర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాద కుక్కలను ఏరివేస్తామని దీని వెనుక పాకిస్తాన్ ప్రమేయం ఉందని ఆయన ఘాటుగా విమర్శించారు. భారత్ శాంతిని కాంకాంక్షిస్తుంటే పాకిస్తాన్ మాత్రం



ఉగ్రవాదులను ప్రేరేపించి శాంతికి భంగం వాటిల్లెలా విచ్చలవిడిగా పాల్పడుతుందని శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. ఉగ్రవాదులను పక్క ఎరివేస్తామని కేంద్రం చూస్తూ ఊరుకోదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా నేతృత్వంలో ఉగ్రవాదులకు తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. యావత్ భారతావని ఈ దుశ్చర్యను రాజకీయాలకు అతీతంగా ఖండించాలని భారతమాత సేవలు అందరూ ఏకమై ముక్తకంఠంతో పాకిస్తాన్ దుశ్చర్యలను ఖండించాలని శ్రీ వర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు..

# ఇర్విన్ లో తండ్రి కొడుకుల పై దాడి

## - కేసు నమోదు.. సిఐ వేణుగోపాల్ రావు..

మాడ్గుల ఏప్రిల్ 23(నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామానికి చెందిన గోరటి యాదయ్య అతని కొడుకు కిరణ్ పై అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దాడి చేయగా వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ వేణుగోపాల్ రావు చెప్పారు. సీఐ తెలిపిన వివరాల మేరకు గోరటి యాదయ్య అతని కొడుకు కిరణ్ బుధవారం ఉదయం వ్యవసాయ పొలంలో పనులు చేస్తుండగా తాటి ముంజల కొరకు వేరే ఊరు వాళ్ళు వారి పొలం వద్దకు రాగా మా పొలంలో ఉన్న తాటి చెట్లకు ముంజలు కోసుకోమని చెప్పారు. తాటి ముంజలు కోసుకోమని చెప్పడానికి మీరెవరు అని యాదయ్య పక్క పొలం వారైనా గోరటి వంశీ, గోరటి జంగయ్య,గోరటి యాదగిరి ముంజలు కోసే వారితో గొడవ పడుతుండగా గోరేటి యాదయ్య మా పొలంలో ఉన్న ముంజలు కోసుకోమని మేమే చెప్పాం మా పొలంలోని చెట్లకు మీరెవరు అని అడగగా కోపం తెచ్చుకున్న గోరటి వంశీ, గోరటి జంగయ్య,గోరటి యాదగిరిలు తాడిచెట్లు గీసే కత్తితో గోరటి



యాదయ్యను గాయపరిచి అతని కుమారుడు కిరణ్ ను కాళ్లతో తన్ని గాయపరచగా బాధితుడు గోరటి యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు. ఈ ఘటనపై గోరటి వంశీ,గోరటి జంగయ్య,గోరటి యాదగిరి లపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# పచ్చటి పొలాలపై చిచ్చు పెడుతున్న రియల్ ఎస్టేట్ బ్రోకర్లు

మాడ్గుల ఫిబ్రవరి 23 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామ రెవెన్యూ శివారులోని నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలంలోని అజిలాపూర్ గ్రామ సమీపంలో ఉన్న సర్వే నెంబర్ 1003 నుండి 1058 వరకు ఉన్న వ్యవసాయ భూములలో ఏమి జరుగుతుందో అని మాడ్గుల మండలంలో చర్చనీ అంశంగా మారింది. కుందారం వంశస్థులకు చెందిన1000 ఎకరాల వ్యవసాయ భూమిలో గత 40 సంవత్సరాల క్రితం మావోయిస్టులు ఎర్ర జెండాలు పాతిన విషయం చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరికీ తెలిసినదే. అప్పట్లో మావోయిస్టులు ఎర్ర జెండాలు ఫాతిన భూమిని ఇర్విన్, అజిలాపూర్,దిల్ వార్ ఖాన్ పల్లి,శేరిఅప్పారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన భూమిలేని నిరుపేదలు అప్పట్లో ఆ భూమిని సాగు చేసుకుని జీవనోపాధి పొందేవారు. గత కొన్ని సంవత్సరాలు ఆ భూమిని సాగుచేసిన బీద ప్రజలకు ఉమ్మడి మహబూబ్ గర్ జిల్లా కలెక్టర్ ఉషారాణి ఆ భూములపై భూమిలేని నిరుపేదలకు 2 ఎకరాల చొప్పున 150 మందికి 450 ఎకరాలు పంపిణీ చేయగా మిగిలిన 550 ఎకరాలు ఆ సాగు చేస్తున్న రైతుల ఆధీనంలోనే ఉండగా మిగిలిన 550 ఎగరాలను కొంతమంది తెలివిగల రైతులు రెండు ఎకరాలు పట్టా ఉంటే 10 ఎకరాలు పైచిలుకు సాగు చేస్తున్నట్టు అజిలాపూర్ గ్రామంలో



గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి రాకతో ఆ భూమికి వారసులైన కుందారం వంశస్థులు ఆన్లైన్ లో దర్శనమివ్వడంతో ఆ భూమిపై అధికార పార్టీ నాయకుల అండదండలతో పట్టాదారులైన కుందారం వంశస్థులు పైరవి చేస్తున్నట్టు సమాచారం. ఆ భూముల వ్యవహారంలో ఏం జరుగుతుందో సమీప గ్రామాల రైతులు వేచి చూడాల్సిందే.

# ఈనెల 25న భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

## - మాడ్గుల తహసిల్దార్ వినయ్ సాగర్...

మాడ్గుల ఏప్రిల్ 23 (నిజం చెపుతాం):రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ఆర్ ఓ ఆర్ భూ భారతి 2025 చట్టంపై మాడ్గుల మండల కేంద్రంలోని వాసవి ఫంక్షన్ హాల్ లో ఈనెల 25న ఉదయం 10 గంటలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తాహసిల్దార్ వినయ్ సాగర్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి పై కొత్తగా వచ్చిన ఆర్ ఓ ఆర్ చట్టంపై నిర్వహించే అవగాహన సదస్సుకు మండలంలోని అన్ని గ్రామాల రైతులు,మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,అధికార పార్టీ నాయకులు,యువజన సంఘాలు,మహిళా సంఘాలు,పుర ప్రముఖులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# నారాయణపేట జిల్లా జడ్జిగా బోయ శ్రీనివాస్ నియామకం

నారాయణపేట జిల్లా ప్రతినిది ఏప్రిల్ 23 (నిజం చెపుతాం)నారాయణపేట జిల్లా నూతన జడ్జిగా బోయ శ్రీనివాస్ నియామకం పై బార్ అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు. న్యాయవాదులు నందు నామాజీ తదితరులు కలిసి జడ్జి ని శాలువాలతో మరియు బొకేలతో సన్మానించారు.



# వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

## కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ..

మాడ్గుల ఏప్రిల్ 23(నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలో బుధవారం మాడ్గుల తాజా మాజీ సర్పంచ్ అంబల్ల జంగయ్య గౌడ్ నివాసంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో తాజా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ వరంగల్ లో ఈ నెల 27న జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు పార్టీ శ్రేణులు దండులా తరలిరావాలని పిలుపునిచ్చారు. మాడ్గుల మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి చలో వరంగల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించిన తదుపరి విలేకరులతోమాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలో జరుగనున్న రజతోత్సవ మహాసభకు కల్వకుర్తి నియో జకవర్గం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సభకు నియోజకవర్గం నుంచి 35 ఆర్టీసీ బస్సులు,నాలుగు వందల వాహనాలతో భారీగా తరలి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. నియోజకవర్గంలోని 166 గ్రామ పంచాయతీలు,అనుబంధ గ్రామాలు,రెండు మున్సిపాలిటీల్లోని 37 వార్డుల్లో బీఆర్ఎస్ జండాల ఆవిష్కరణకు దిమ్మెలను ఏర్పాటు చేశామన్నారు. మండలం నుంచిహాఅన్ని వాహనాలు చేరుకుం టాయని అక్కడి నుంచి ర్యాలీగా వరంగల్ సభకుతరలి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ సూదిని తిరుమల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శంకర్ నాయక్, తాజా మాజీ



ఎంపీటీసీల గ్యార వెంకటయ్య (చంటిబాబు) సరిత బ్రహ్మం గౌడు,పార్టీ సీనియర్ నాయకులు లాలయ్య గౌడ్ విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణారెడ్డి, రవితేజ, ధర్మారెడ్డి, రాజు గౌడ్ ,మాజీ సర్పంచులు రమేష్ రెడ్డి, శ్రీను యాదిరెడ్డి యాదయ్య పార్వతమ్మ మాజీ డైరెక్టర్ సుభాష్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నయ్య, వెంకటయ్య యాదవ్, యాదయ్య గౌడ్, వెంకటయ్య ,లక్ పతి తిరుపతి, దేవరాజు నాయక్, వెంకటయ్య,గణేష్, కుమార్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి నుండి విద్యార్థులకు వేసవి సెలవులు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (నిజం చెపుతాం) వేసవి సెలవులలో విద్యార్థులు ప్రతిరోజు ఇంటిదగ్గర 4 నుంచి 5 గంటలు చదువుకునే విధంగా వారిని ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులచే తెలుగు మరియు ఆంగ్లము పుస్తకాలు చదివించడం, వార్తాపత్రికలు చదివించడం, రాయించడం చేయాలని, గణితంలో ఎక్కాలు, చతుర్విధ ప్రక్రియలు, ఇతర గణిత సమస్యలు సాధించే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు తరగతివారిగా ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు విద్యార్థులను వేసవి సెలవుల్లో బయట ఎక్కువగా వదలకుండాహా జాగ్రత్తలు తీసుకోవాలనిహావిద్యార్థిని ఇంటిదగ్గరహాచదువుకునేటట్లు విద్యార్థి పై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని మరియుహాహా విద్యార్థులకు వార్తాపత్రికలు మ్యాగ్జిన్లుహాకథల పుస్తకాలు వేసవిహాసెలవులలో చదివేటట్లు విద్యార్థులను ప్రోత్సహించాలనిహా తెలియజేశారు సమావేశంలో పాఠశాల యొక్క వాతావరణము విద్యార్థుల యొక్క ప్రగతిహాహాతరగతిలో ప్రథమ ద్వితీయ తృతీయహావచ్చినటువంటి మార్కుల విద్యార్థులకు విద్యార్థి ప్రగతి పత్రాలు ఇవ్వడం జరిగింది మరియు ఆరో తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులకు




తరగతుల వారిగా ప్రగతి పత్రాలు పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మణెమ్మ చైర్మన్హామాట్లాడుతూహావచ్చే విద్యా సంవత్సరం ప్రైవేట్ పాఠశాలలో చదివే అటువంటి పిల్లలనుహా ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ చేయాలని తెలిపారసమావేశంలోహా మొత్తము 95 మంది తల్లిదండ్రులు సమావేశానికి హాజరైనారుహాహా ఈ కార్యక్రమంలో మధుసూదన్ రావు హెచ్ భాను ప్రకాష్హాలక్ష్మణ్హాప్రతాప మంగళ నిర్మల శశిరేఖ శిరీషహాశ్రీదేవి నరసింహహావెంకటేష్ పాల్గొన్నారు.

# తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తా

– 3 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రజలకు / ఉప్పల్

ఏప్రిల్ 23 (నిజంచేపుతాంతన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి గారితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. 3 కోట్ల రూపాయల నిధులతో శ్రీనివాస్ నగర్ భవాని నగర్ మరియు మార్కండేయ నగర్ మరియు కమల నగర్ లో రోడ్డు బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి , మహిపాల్ రెడ్డి కుమార స్వామి లక్ష్మి నారాయణ పటేల్ ,మనేమ్మ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 23(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట్ (అ) మండలం రామోజీ పల్లి గ్రామానికి చెందిన సుమారు 100 మంది బుధవారం కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ నుండి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని పాలనతో విసిగిపోయి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎమ్మెల్యే గారిని అడిగితే మా ప్రభుత్వంలో దేనికి గ్యారెంటీ లేదు అని చెప్పడంతో ఈ ప్రభుత్వమే గ్యారెంటీ లేదు ఎవరికి గ్యారెంటీ లేదు అని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ఈ కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న వీరోచిత పోరాటానికి ఆకర్షితులై గులాబీ కండువా కప్పుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని గులాబీ కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ,మాజీ వైస్ ఎంపీపీ రమేష్,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్,మాజీ కో ఆప్షన్ సభ్యులు యాదుళ్ళ,మాజీ ఎంపీటీసీ యాకూబ్,మాణిక్యం రెడ్డి, మాజీ సర్పంచ్ విఠల్ గౌడ్,



మాజీ ఎంపీటీసీ దత్తు, సీనియర్ నాయకులు సుభాష్, కిషన్ సెట్ నాయకులు ఉప్పరీ సాయిలు, దంతేల రాజు, అనంతరావ్, జక్కరయ్య ,భూమేష్, సాయిలు, లక్ష్మణ్, కృష్ణ, కన్నయ్య, చిట్టబోయిన శ్రీశైలం, సాయిలు, సాయికృష్ణ,పలంచ లక్ష్మయ్య, నగేష్, మహేష్, ఉప్పారి హన్మంతు, వడ్ల సతీష్, రామగల్ల బాలకృష్ణ, తదితులున్నారు.

# ఊరుకొండ మండలంలోభూభారతి పై అవగాహన సదస్సు

## - కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ బి.విజయేంద్ర బోయి

ఊర్కొండ ఏప్రిల్ 23 నిజం చెపుతాంఊరుకొండ మండల కేంద్రంలో లోని రైతు వేదిక నేడు నిర్వహించిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం భూ భారతి అవగాహన సమావేశం నిర్వహించారు. సుమారు గంటకు పైగా భూభారతి చట్టం పై జిల్లా కలెక్టర్ గారు అవగాహన కల్పించడం జరిగింది. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ బి.విజయేంద్ర బోయి

